


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 156 | శుక్రవారం 13 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 156 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 FRIDAY february 2026 PAGES : 8 Rs :2-00


## మండలిలో మాటల యుద్ధం.. బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం: ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు. ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.

## కాకాణికి నోటీసులు జారీ చేసిన పోలీసులు



అమరావతి: గత కొన్ని రోజులుగా వైసీపీ నేతలకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ల అరెస్టులు, రిమాండ్లు అందరికీ తెలిసిందే. ఇప్పుడు మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వంతు వచ్చింది. ఆయనకు నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గుమ్మలదిన్నెలో బాలిక మృతిపై నిరాధార ఆరోపణలు చేశారని, ఈ నెల 14న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీ సులు పేర్కొన్నారు. నెల్లూరులోని ఆయన నివాసంలో నోటీసులు అందజేశారు. నోటీసులపై కాకాణి ఇంకా స్పందించాల్సి ఉంది. మరోవైపు, నెల్లూరు జిల్లాలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో కాకాణి ఇప్పటికే జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన బెయిల్ పై బయట ఉన్నారు. బెయిల్ పై బయటకు వచ్చినప్పటి నుంచి ఆయన కూటమి ప్రభుత్వంపై విమర్శల దాడిని మరింత పెంచారు.

## కొలికపూడికి పల్లా వార్నింగ్



అమరావతి:తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై ఇటీవల విమర్శలు వస్తుండడంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ రోజు అసెంబ్లీ లాబీలో కొలికపూడితో పల్లా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీతోనే ఆయనకు గుర్తింపు వచ్చిందని, వ్యక్తిగతంగా ఆయన జీరో అనే విషయాన్ని గుర్తించాలంటూ పల్లా శ్రీనివాస్ హితవు పలికారు. అది గుర్తించి నడుచుకోవాలని సూచించారు. పార్టీ లైన్ దాటితే ఉపేక్షించబోమని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలను కొలికపూడికి తెలియజేశారు. వాట్సప్ స్టేటస్ లతో ఎవరిపై పోరాటం చేస్తున్నారని పల్లా ఆయనను నిలదీశారు. మందలించినా కూడా పద్ధతి మార్చుకోకుంటే పార్టీ ఆయనను ఎమ్మెల్యేగా గుర్తించడం మానేస్తుందని స్పష్టం చేశారు. కాగా, అనుభవరాహిత్యం వల్లే పొరపాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. సీనియర్లు తనకు మార్గనిర్దేశం చేయాలని ఆయన కోరారు.

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం: అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

- నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి
- పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ
- విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి



అమరావతి: రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) క్యాంపస్‌లలో పూర్తిస్థాయి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. శాసనసభలో దీనిపై మాట్లాడిన ఆయన, ఈ క్యాంపస్‌ల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిధుల కోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రితో చర్చలు జరిపామని లోకేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'సాస్కీ' పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్‌లు) సిద్ధం చేస్తున్నామని, తద్వారా కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న నాలుగు క్యాంపస్‌లకు అవసరమైన నిధుల వివరాలను మంత్రి సభకు తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌లో పనులు పూర్తి చేయడానికి రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో నిర్మాణాలకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. అదేవిధంగా, ఒంగోలు క్యాంపస్‌కు రెండు దశల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పనులు పూర్తి చేయడానికి రూ.300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శాశ్వత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో తాత్కాలిక అకాడమీల కోసం వేర్వేరు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే విద్యార్థులు అక్కడే తమ కోర్సును పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని లోకేశ్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి, శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసే అవకాశంపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, తగిన పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

## గవర్నర్ ప్రసంగంపై చర్చ ప్రారంభం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి వాయిదా పడ్డాయి. శాసనసభ వాయిదా పడిన కొద్దిసేపటికే శాసనమండలి సైతం శుక్రవారానికి వాయిదా పడింది. గురువారం ఉదయం రెండు సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇరు సభల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఇక శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మంత్రి పార్థసారథి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఒకానొక దశలో ఈ ఇరువురు ఒకరిపై ఒకరు ఛాలెంజ్ చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు. సమావేశాల ప్రారంభం వేళ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. ఈ సమావేశానికి వైసీపీ ఎమ్మెల్యేలు మొత్తం 11మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో పెద్దఎత్తున వారు నినాదాలు, నిరసనలు తెలిపారు. సభ ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వైసీపీ సభ్యులంతా వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం చర్చ జరిగింది. అనంతరం సభ శుక్రవారానికి వాయిదా పడింది. మరోవైపు బుధవారం నాడు అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు అనుసరించి తీరు పట్ల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ వాళ్లకి 11 అసెంబ్లీ సీట్లు వచ్చాయని.. అసెంబ్లీకి 11వ తేదీన వచ్చారని.. కేవలం 11 నిమిషాలసేపు సభలో వారు ఉన్నారంటూ స్పీకర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు.

## మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.

## తిరుమల లడ్డూ అంశంపై బాలినేని శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



అమరావతి: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈ అంశంపై అధికార పక్షం, వైసీపీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ అంశంపై తాజాగా జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా చెప్పారని బాలినేని అన్నారు. ఆ అంశంపై పదేపదే మాట్లాడటం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని చెప్పారు. ఇంతటితో ఈ అంశాన్ని వదిలేయడం మంచిదని... ఎవరైనా తప్పు చేసి ఉంటే వారి సంగతి వేంకటేశ్వరస్వామి, సీబీఐ వాళ్లు చూసుకుంటారని అన్నారు. ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగించాలనేది తమ అధినేత పవన్ కల్యాణ్ చూసుకుంటారని చెప్పారు.

# సముద్ర ముఖద్వారం ధ్వంసం ఘటనపై చర్యలు తీసుకోండి

### జాతీయ మానవ హక్కుల కమిషన్ : నాలుగు వారాలలో నివేదిక కోరుతూ ఆదేశాలు జారీ









రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 12: బాపట్ల జిల్లాలో ఈపూరుపాలెం స్ట్రైట్ కట్ బాపట్ల--చీరాల సరిహద్దు సముద్రతీరంలో కలిసే ప్రదేశంలో ఏర్పడిన సహజ సముద్ర ముఖద్వారం (మొగ/పోగరు) మరియు దానికి ఆనుకుని ఉన్న ఇసుక రక్షణ దిబ్బలు (సాండ్ డ్యూన్స్) ను శ్రీ భ్రమర ఇన్‌ఫ్రా సంస్థ, దాని యజమాని గల్లా రామచంద్రరావు, అలాగే గతంలో భాగస్వాములుగా వ్యవహరించిన బుర్ల వెంకటరావు, పద్మావతి ధ్వంసం చేసిన విషయాన్ని అత్యంత ప్రమాదకరంగా భావించి సదరు వ్యక్తులపై పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 లోని సెక్షన్ 5, 10 మరియు 19 ప్రకారం తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు ప్రారంభించవలసిందిగా కోరుతూ, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజెడ్ఎంఏ) పరిధిలోని అప్పటి జిల్లా స్థాయి కమిటీ (ఐూజ) అధికారులపై, అలాగే రెవెన్యూ, పంచాయతీ రాజ్, సాగునీటి, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, మత్స్య శాఖల అధికారుల బాధ్యతారాహిత్యం లేదా కుమ్మక్కు కావడం ద్వారా జరిగిన ఉల్లంఘనలకు సహకరించినందుకు తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు ఒక కిలోమీటర్‌కు పైగా విస్తరించిన ధ్వంసమైన సముద్ర ముఖద్వారం మరియు ఇసుక రక్షణ దిబ్బలను, జ౯౯ మార్గదర్శకాలు మరియు పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం, వాటి అసలు పర్యావరణ స్థితికి పునరుద్ధరించవలసిందిగా, ఇది సముద్ర పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధి రక్షణకు అత్యంత అవసరంగా భావించి జాతీయ మానవ హక్కుల కమిషన్, న్యూ ఢిల్లీ వారికి సత్వరమే జోక్యం చేసుకోవాలని బాపట్ల జిల్లా వేటపాలెం నివాసి అయిన జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి దాఖలు చేసిన ఫిర్యాదుపై ఎన్.హెచ్.ఆర్.సి గురువారం స్పందించింది. బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఈమెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీఈమేరకు బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీచేసింది. సదరు ఫిర్యాదుపై 4 వారాలలోగా తగిన చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆదేశించింది. ఎన్.హెచ్. ఆర్.సి కార్యాలయం న్యాయవిభాగం సెక్షన్ ఆఫీసర్ పంకజ్ కుమార్ కయెన్ గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ కు ఈమెయిల్ ద్వారా ఉత్తర్వులు జారీచేశారు. ఈ సమస్యపై స్థానిక మత్స్యకారులు, వివిధ ప్రజా సంఘాలు, న్యాయవాదులు పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికీ రాజకీయ వత్తిళ్ళ కారణంగా ఈ సమస్య సద్దుమనిగిపోయింది. ఎన్.హెచ్.ఆర్.సి జోక్యంతో మత్స్యకారులకు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాల్సిందే.



# ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక ధర్నా

### తక్షణం నెల్లూరు కార్పొరేషన్ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్: ప్రభుత్వ తీరును ఎండగట్టిన గిరిజన నేతలు

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 12:
నెల్లూరు కార్పొరేషన్ మేయర్ ఎన్నికకు తక్షణం నోటిఫికేషన్ విడుదల చేయాలని గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం విజయవాడలోని ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ గిరిజనుల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జిల్లాకు ఒక రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు. విశాఖపట్నం మేయర్ ఎన్నికకు పది రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మరి అదే పరిస్థితి నెల్లూరులో ఎందుకు కొనసాగించలేదని ఆయన ప్రశ్నించారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదా అంటూ నిలదీశారు.




రాష్ట్రంలో కులాలను విభజించి పాలిస్తున్నారని, ఇలాంటి పరిస్థితులు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి అగ్రవర్ణాల ఆధిపత్యం నిదర్శనం అన్నారు. ఎన్నికల కమిషన్ కూడా నెల్లూరు మేయర్ ఎన్నిక పై స్పందించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం మేయర్ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా యానాదుల గిరిజన యాత్ ఫెడరేషన్ ప్రతినిధులు బాపట్ల జల్లా చైర్మెన్ కొమరగిరి వెంకట ప్రసాద్,ప్రధాన కార్యదర్శి గందళ్ళ నరేష్, వేటపాలెం మండలం మహిళా అధ్యక్షురాలు రాపూరి అల్లూరమ్మ, పొట్లూరి శ్రీను, పొన్నం జాలయ్య,పాలెపు నాగరాజు, రాపూరి కోటేశ్వరమ్మ, చౌటూరి నాగరాజు, కత్తి అంకయ్య, రాష్ట్ర నాయకులు, నెల్లూరు, గుంటూరు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పండుగను జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్




రాయల్ జర్నలిజం (చిన్నగంజాం), ఫిబ్రవరి 12:
మహా శివరాత్రి సందర్భంగా చిన్నగంజాం మండలంలోని కొత్తపాలెం, సోపిరాలలో నిర్వహించే శివరాత్రి తిరునాళ్ల ఉత్సవాలను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకొని చిన్నగంజాం మండలం సోపిరాలలోని రామకోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం



గ్రామ పంచాయతీలోని బాల కోటేశ్వర స్వామి దేవాలయాలను గురువారం జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సందర్శించారు. రెండు ఆలయ కమిటీల సభ్యులు జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల పరిసర ప్రాంతాలను, క్యూలైన్ల ఏర్పాటును, సాంస్కృతిక కళా ప్రదర్శనలు జరిగే ప్రదేశాలను మరియు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసే స్థలాలను ఎస్పీ పరిశీలించారు. అనంతరం రెండు ఆలయ కమిటీల ప్రతినిధులతో, సంబంధిత శాఖల అధికారులతో స్థానిక శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి, మహాశివరాత్రి తిరునాళ్లు విజయవంతంగా జరిగేలా అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన ఈ దేవాలయాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్, ఆలయ కమిటీలతో సమన్వయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. గత ఏడాది మహాశివరాత్రి రోజున సుమారు 30 వేల మందికి పైగా భక్తులు వచ్చినట్లు అంచనాలు ఉన్నాయని, ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున తగిన ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్యూ లైన్లు, బ్యారికేడ్లు, పార్కింగ్ ప్రదేశాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఉంచుతామని వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో వృద్ధులకు, చిన్న పిల్లలకు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రెండు ఆలయాలకు వచ్చే భక్తులలో 80 శాతం మంది రైల్వే ట్రాక్‌లు దాటుకుని వస్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమని ఎస్పీ హెచ్చరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ అధికారుల సమన్వయంతో తగినంత మంది సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తామని, భక్తుల రద్దీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరైనా తప్పిపోయిన పక్షంలో అనౌన్సింగ్ ద్వారా వారిని గుర్తించే ఏర్పాట్లు ఉన్నాయని పేర్కొన్నారు. నేరాలు జరగకుండా నిరోధించేందుకు మఫ్టీలో కూడా పోలీస్ సిబ్బందిని



ఏర్పాటు చేస్తున్నామని, మహిళా భక్తులు తమ ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భక్తులందరూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర నాయుడు, డిఎస్పి మోయిన్, ఎస్బి ఇన్‌స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కార్యవర్గ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బాదంపాలు పంపిణీ




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 12: స్థానిక జీవికేసి స్వామి దయానంద సేవాశ్రమం నందలి విద్యార్థులకు వేటపాలెం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, రావూరిపేట పంచాయతీ వార్డ్ మెంబర్ వుటుకూరి కోటి స్వామి గుప్త గురువారం అల్పాహారం క్రింద బాదంపాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సెక్రెటరీ ప్రత్తి వెంకట సుబ్బారావు, సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మి పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 12:
పెట్టుబడిదారీ వర్గాలకు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులు సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని ఏఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత సార్వత్రిక సమ్మెలో భాగంగా అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చిన్నబజారు సెంటర్ నుంచి వేటపాలెం సెంటర్ వరకూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఈ చట్టాల వలన రోజుకు 10 నుంచి 12, 13 గంటలు పని చేయాల్సి వస్తుందని, ఉద్యోగ భద్రత, పని భద్రత, పనికి తగ్గ ఫలితం కార్మికులకు లేకుండా పోతున్నాయని, అనేక పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయూ నాయకులు పింజల భూషణబాబు, వార్తి కోట సుబ్బారావు, లేళ్ళ రమేష్, బట్ట వెంకటేశ్వర్లు, ప్రజాతంత్ర చేనేత నాయకులు పాల్గొన్నారు.

# చీరాల అభివృద్ధికి ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర పోషించాలి




రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 12: చీరాల నియోజకవర్గ అభివృద్ధి అంశంలో ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర పోషించాలని, రాజకీయ రాద్ధాంతాలు కాకుండా ప్రజా ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ గురువారం సూచించారు. చీరాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్న ఈ సమయంలో అనవసర ఆరోపణలు, రాజకీయ విమర్శలతో పనులు ఆలస్యం కావడం ప్రజలకు మేలు చేయదని, చీరాల పట్టణం మరియు పరిసర గ్రామాలలో రహదారులు, తాగునీటి సరఫరా,ఆరోగ్య సేవల వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులు సకాలంలో పూర్తి కావాలంటే అధికార యంత్రాంగానికి ప్రజా ప్రతినిధుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రతిపక్షం పాత్ర ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమని, అయితే అది నిర్మాణాత్మకంగా ఉండాలని,ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను సేకరించి, వాస్తవ ఆధారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే పరిష్కారాలు త్వరగా సాధ్యమవుతాయని అన్నారు. కేవలం రాజకీయ లాభం కోసం విమర్శలు చేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదని, ఇటీవల చీరాలలో ఫ్లెక్స్ ఏర్పాటు విషయంలో ఆరోపణలు ప్రతి ఆరోపణలు అనవసరమని, అభివృద్ధి పనులపై పారదర్శకత, నాణ్యత, సమయపాలన విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. చీరాల అభివృద్ధి అందరి బాధ్యత. అధికార పార్టీ, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రజా ప్రయోజనాల విషయంలో కలిసి పనిచేయాలి. అనవసర రాద్ధాంతాలు పక్కనబెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా, పారదర్శక పాలనతో చీరాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ఎమ్మెల్యే మాలకొండయ్య లక్ష్యమని దీనిని ప్రజలు అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు అర్థం చేసుకోవాలని స్పష్టం చేశారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# తిరుపతి లో వెంకటేశ్వర స్వామి పెళ్లూరు లో పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఉదయస్తమన సేవలు

రాయల్ జర్నలిజం (పెళ్లూరు) ఫిబ్రవరి 12: తిరుమలలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఏ విధంగా ఉదయాస్తమాన సేవలు నిర్వహిస్తారో అదేవిధంగా పెళ్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి అనుగ్రహ శక్తి పీఠం నందు శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఉదయాస్తమాన సేవలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు ప్రసాద్ స్వామి, వైఖానస ఆచార్య మురికిపూడి త్రినాథ చక్రవర్తి ఆచార్యులు తెలిపారు. ఈనెల 13వ తేదీ శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఉదయాస్తమాన సేవలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9:00 వరకు నిర్వహించడం




జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలై, సహస్రనామార్చన, విశేషాలంకరణ, శ్రీనివాస దివ్య అనుగ్రహ హోమము, శ్రీవారి కల్యాణోత్సవము, సహస్ర దీపాలంకరణ సేవ, శ్రీవారి పుష్పయాగము, ఏకాంత సేవ మొదలైన నిత్యోత్సవం, ఉదయాస్తమాన సేవలు తిరుమలలో నిర్వహించే విధంగా వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒంగోలు పరిసర ప్రాంత ప్రజలు, పెళ్లూరు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీవారికి వైభవోపేతంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను కనులారా తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ జిందాల్ సంస్థ ప్రతినిధులు మరియు అధికారులతో సమీక్ష



రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 12: ఒంగోలు, జిల్లాలో ఐరన్ ఓర్ తవ్వకాలకు జిందాల్ సంస్థకు భూములు కేటాయించడానికి సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన చాంబర్ లో జిందాల్ సంస్థకు ఐరన్ ఓర్ తవ్వకాలకు భూము ల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ జిందాల్ సంస్థ ప్రతినిధులు మరియు అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలేటివారి పాలెం మరియు లింగసముద్రం మండలాలలో జిందాల్ సంస్థ ఐరన్ ఓర్ త్రవ్వకాలకు ప్రభుత్వం అనుమ తులు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఐరన్ ఓర్ త్రవ్వకాలకు వలేటి వారిపాలెం మండలం మరియు లింగసము ద్రం మండలాలలో 5000 ఎకరాల భూములు కావసి ఉందని ఆయన చెప్పారు. అద్దంకివారిపాలెం మరియు లక్ష్మక్కపల్లి గ్రామాలలో 1340 హెక్టార్లలో అటవీ భూములు ఉన్నాయ ని వాటినిమార్చిడి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధి కారులకు చెప్పారు. ఐరన్ ఓర్ బ్లాక్స్ వద్ద మొక్కలు నాటడానికి మరో 1500 ఎకరాలు భూములు అవసరం అని చెప్పారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా అటవీశాఖ అధికారి వినోద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ విజయ మోహన్, జిందాల్ సంస్థ ప్రతి నిధులు కిరణ్, లింగసముద్రం తాసిల్దార్ హుస్సేన్, వలేటివారిపాలెం తాసిల్దార్ హనుమా యమ్మ తదితరులు పాల్గొన్నారు.




# సైక్లింగ్ చేస్తే అనేక ప్రయోజనాలు

- సైక్లింగ్ చేయటం వల్ల డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలు నియంత్రణలో ఉంటాయి
- రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 12: ప్రతిరోజూ సైక్లింగ్ చేస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఇది ఒక అద్భుతమైన శారీరక వ్యాయామమని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు చెప్పారు. గురువారం పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం వద్ద యువజన వారోత్సవాలలో భాగంగా మూడవరోజు బాలురకు స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వల్ల శరీరానికి మంచి వ్యాయామం అవుతుంది అన్నారు. శరీరం లో పేరుకుపోయిన కొవ్వు కరుగుతుంది. సైక్లింగ్ చేయటం వల్ల శరీరంలో ఆక్సిజన్ స్థాయి, ఏకాగ్రత పెరుగుతుంది. సైక్లింగ్ చేయటం వల్ల డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలు నియంత్రణలో ఉంటాయి. అంతేకాదు సైక్లింగ్ వల్ల మానసికంగానూ లాభాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. సైక్లింగ్ వల్ల శరీరానికి బోలెడు లాభాలు ఉంటాయి. రెగ్యులర్ సైక్లింగ్ చేస్తే కండరాలు మరింత పెరిగేందుకు తోడ్పడుతుంది అన్నారు. బరువు తగ్గాలనుకునే వారు రెగ్యులర్‌గా సైక్లింగ్ చేయడం మంచి వ్యాయామంగా ఉపయోగపడుతుంది అన్నారు. అంతే కాకుండా మానసిక సమస్యలతో బాధపడే వారు సైక్లింగ్ చేస్తే ఉపశమనంగా అనిపిస్తుంది అన్నారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం బాల బాలికలకు స్లో సైక్లింగ్ పోటీలో నిర్వహించినట్లు తెలిపారు. సీనియర్ సైక్లింగ్ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ పాఠశాలకు చెందిన అఖిల్, చందు ప్రథమ ద్వితీయ బహుమతులు గా నిలిచారు. తృతీయ బహుమతి గా అక్షర విద్యా భవన్ పాఠశాలకు చెందిన ఎస్ కె కలీషా నిలిచారు. జూనియర్ స్లో సైక్లింగ్ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ పాఠశాలకు చెందిన రామ మల్లికార్జున్, శివ సాయి ప్రథమా, తృతీయ బహుమతులుగా నిలిచారు. బాపట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన నోయల్ డేవిడ్ ద్వితీయ బహుమతి సాధించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు హరిబాబు, బూర్లే రామసుబ్బారావు, జెవి కృష్ణారావు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 12: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా రెండవ రోజు కొత్తపాలెం, చెరుకూరు గ్రామాలలో ఉన్నటువంటి సచివాలయ ప్రైమరీ హై స్కూల్ ఆసుపత్రి రైతు సేవా కేంద్రం గ్రామ ప్రధాన కుడళ్ళ పరిసర ప్రాంతాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, కలుపు మొక్కలు, కాగిత వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. గ్రామ ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించడం జరిగినది. చెరుకూరు ఏకేఎంఆర్ హై స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు వ్యవసాయ అనుబంధ కోర్సులపై తదనంతరం ఉండే ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, డాక్టర్ డి విజయకుమార్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి



**గుంటూరు,:** ఉపాధి హామీ పనులు (జి రామ్ జి పనులు) వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులుతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి నాటికి నిర్దేశించిన లక్ష్యాలు విధిగా పూర్తి కావాలని స్పష్టం చేశారు. పనులు పూర్తి చేయుటకు ప్రతి రోజు, ప్రతి వారం వారీగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలని ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు వేగవంతానికి స్పష్టమైన కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షణ పక్కాగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ చట్టాలు రద్దు చేయాలి

## బాపట్లలో ప్రజా సంఘాలు, కార్మికులు నిరసన భారీ ర్యాలీ




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 12:
ఏ ఐ టి యు సి,సి ఐ టి యు.ఐ ఎఫ్ టి యు. ఐ ఎన్ టి యు సి.కార్మికు ల సంఘాల ఆధ్వర్యంలో గురువారం బిజెపి ప్రభుత్వం చేసిన నల్ల లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ నిరసన చేపట్టారు. పట్టణంలో ప్రజా, కార్మిక సంఘాల నాయకులు ఈ నిరసన ర్యాలీకి మద్దతు తెలిపారు. నిరసనకారులు ప్లకార్డులు చేబుని పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసిన నల్ల లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని నిరసన కారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వినయ్ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల ప్రాథమిక హక్కులను బలహీనపరుస్తున్నాయని అన్నారు.ఈ కోడ్స్ ద్వారా ఉద్యోగ భద్రత తగ్గిపోవడం, కాంట్రాక్ట్ విధానం పెరగడం, సమ్మె హక్కుపై పరిమితులు విధించడం వంటి అంశాలు కార్మికులకు నష్టం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలంటే ఈ లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, కార్మికులకు అనుకూలమైన చట్టాలు అమలు చేయాలన్నారు. కార్మిక హక్కులు రాజ్యాంగ పరిరక్షణలో భాగం కావడంతో ప్రభుత్వం వాటిని గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలోసి పి ఎం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండయ్య ,కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దోనేపూడి రవి, భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు పాల్గొన్నారు

# ఘనంగా "సాయి అఖండ జ్యోతి" బైక్, కారు ర్యాలీ

## భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వెలిగించిన జ్యోతి నగర పర్యటన




రాయల్ జర్నలిజం (ఒంగోలు), ఫిబ్రవరి 12: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వెలిగించిన "సాయి అఖండ జ్యోతి" శ్రీ సత్య సాయి రన్ అండ్ రైట్ ఆధ్వర్యంలో "స్పిరిట్ ఆఫ్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా గురువారం ఒంగోలు చేరిన సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నగరంలో బైక్ అండ్ కార్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, నగర ప్రజలు, సాయి భక్తులు, సాయి సేవాదళ్ యువత పాల్గొన్నారు. గాంధీ నగర్ లోని ఈ సత్య సాయి మందిరం సమగ్ర విద్యా కేంద్రం వద్ద సాయి అఖండ జ్యోతికి ప్రత్యేక పూజల అనంతరం బైక్ అండ్ కార్ ర్యాలీ ని నగర మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. ముంగమూరు రోడ్డు, విఐపి రోడ్డు మీదుగా జాతీయ పతాక, సాయి పతాకములు చేపట్టి ర్యాలీ నిర్వహించారు. చివరగా నెల్లూరు జిల్లా నుండి వచ్చిన ప్రతినిధులకు సాయి అఖండ జ్యోతి ను అందించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు టి. రామిరెడ్డి, కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు, సిద్ధ వెంకట సాయిబాబు, పి. చంద్రశేఖర్ రెడ్డి, ఎం వి ఆర్ కే. ప్రసాద్, పి. సాయి కృష్ణ, కృష్ణ, గీత, రాజేశ్వరి, పుష్పలత, బాల పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తీరంలో... యోగాసనం పాకల బీచ్ లో నిర్వహణ




రాయల్ జర్నలిజం ( సింగరాయకొండ) ఫిబ్రవరి 12: పాకల బీచ్ లో సందడి మొదలైంది. ఈనెల 14, 15వ తేదీలలో నిర్వహించే బీచ్ ఫెస్టివల్ లో భాగంగా గురువారం ఇక్కడ యోగాసనాల కార్యక్రమం జరిగింది. స్టెప్, ఆయుష్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ యోగాసనాల కార్యక్రమంలో రాష్ట్ర మ్యారీ టైం బోర్డు ఛైర్మన్ శ్రీ.దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మాల కార్పొరేషన్ ఛైర్మన్ పి.విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ శషేక్ రియాజ్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ బి.చిన ఓబులేసు పాల్గొన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు, స్థానికులు యోగాసనాలు వేశారు. పతంజలి యోగ కేంద్రం శిక్షకులు బాలసుబ్రమణ్యం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది. బీచ్ ఫెస్టివల్ లో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొనాలని అతిధులు పిలుపునిచ్చారు. స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



RNI : APRIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఏపీలో కొత్తగా 2 ఆర్టీసీ బస్ డిపోలు.. ఈ రెండు నగరాల్లో ఏర్పాటు, మరో 11 డిపోల్లో

అమరావతి : ఏపీకి కేంద్రం 750 విద్యుత్ బస్సుల్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ బస్సుల్ని పీఎం- ఈబస్ సేవ పథకం కింద కేటాయించారు. అయితే ఈ బస్సుల కోసం డిపోల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ 750 బస్సుల్ని ఆయా డిపోలకు కేటాయించారు.. అయితే ఈ డిపోల్లో విద్యుత్, సివిల్ పనులు చేపట్టనున్నారు. అలాగే రెండు చోట్ల కొత్తగా బస్ డిపోలోను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో నిధులతో పాటుగా ఆయా పథకాల కింద లబ్ధి పొందుతోంది. 'పీఎం- ఈబస్ సేవ' పథకం కింద ఏపీఎస్ఆర్టీసీకి కేంద్రం విద్యుత్ బస్సులు కేటాయించిన సంగతి తెలిసిందే. మొత్తం 750 ఎలక్ట్రికల్ బస్సుల్ని 11 నగరాలకు కేటాయించారు. ఈ మేరకు విద్యుత్ బస్సుల కోసం ఆయా డిపోల్లో సివిల్, విద్యుత్ పనులు దిశగా అడుగులుపడుతున్నాయి. ఈ 750 కొత్త బస్సుల్లో విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరుకు 100 బస్సుల చొప్పున కేటాయించారు. రాజమహేంద్రవరం, కాకినాడ, మంగళగిరి, తిరుపతి (మంగళం), అనంతపురం, కడప, కర్నూలుకు 50 బస్సుల చొప్పున కేటాయించారు.ఏపీకి కేటాయించిన ఈ 750 బస్సుల్ని పుణెకు చెందిన పినాకిల్ సంస్థ నడపుతుంది. రాష్ట్రానికి కేటాయించిన ఈ బస్సుల కోసం డిపోల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలి. కేంద్రం వాటా కింద సివిల్ పనుల్లో రూ.64 కోట్లు విడుదల చేశారు. అలాగే హై టెన్షన్ కరెంట్ లైన్లు, సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు రూ.101 కోట్లు కూడా మంజూరు చేశారు. ఈ పనులకు సంబంధించి ఆయా డిపోల వారీగాపనులు చేపట్టేందుకు టెండర్లు పిలవనున్నారు. ఈ డిపోల్లో ఆర్టీసీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం సివిల్ పనుల్ని చేపడుతుంది. విద్యుత్‌శాఖ విద్యుత్‌కు సంబంధించిన పనులు చేపట్టనుంది. 2027 మార్చి నాటికి ఈ పనులు పూర్తి చేసి ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభించాలని భావిస్తున్నారు. విద్యుత్ బస్సుల కోసం మొత్తం 11 డిపోల్లో ఏర్పాట్లు చేయనున్నారు.. సివిల్, విద్యుత్ పనులకు కేంద్రం నిధులు విడుదల చేసింది. విశాఖపట్నం, రాజమహేంద్రవరంలలో కొత్త డిపోల నిర్మించనున్నారు. విజయవాడ విద్యాధరపరం నుంచి 200 ఎలక్ట్రికల్ బస్సులు నడపనున్నారు. అక్కడ వర్షాకలంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి.. వాటిని పరిష్కరించనున్నారు. అక్కడ డిపోను ఎత్తు పెంచి కొత్తగా నిర్మాణం చేయనున్నారు. గుంటూరు-2 డిపోకు 100 బస్సులు కేటాయిస్తారు.. ఆ డిపోను కూడా ఎత్తులో నిర్మిస్తారు. నెల్లూరు-2 డిపోకు కూడా 100 బస్సులు కేటాయించగా.. అక్కడ సివిల్ పనులు చేస్తారు. విశాఖపట్నానికి కేటాయించిన 100 బస్సుల్లో గాజువాక డిపోకు 50 కేటాయించారు. అక్కడ డిపోలో ఈ ఎలక్ట్రిక్ బస్సుల కోసం కొత్తగా నిర్మాణం చేయనున్నారు. మరో 50 బస్సుల కోసం సింహాచలం దగ్గర కొత్తగా నిర్మించే సింహపురి డిపోకు కేటాయిస్తారు. మిగిలిన కాకినాడ, మంగళగిరి, రాజమహేంద్రవరం, తిరుపతి మంగళం, కడప, కర్నూలు, అనంతపురం డిపోల్లో విద్యుత్ బస్సుల కోసం సివిల్ పనులు చేస్తారు. ఈ మేరకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించనున్నారు.. కాంట్రాక్టర్ ఎంపిక పూర్తికాగానే పనులు ప్రారంభించనున్నారు. మొత్తం మీద రాష్ట్రానికి త్వరలోనే ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయి.

## రేవంత్ సర్కార్ వాలంటీర్ల నియామకం.. రోజూ రూ.1500 సంపాదించే ఛాన్స్



హైదరాబాద్: తెలంగాణ సర్కార్ గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు తాత్కాలికంగా చక్కని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సిద్ధమైంది. కేంద్రం యాసంగి పంట సర్వేకు గెడ్‌లైన్ విధించగా.. గడువులోగా పూర్తి చేసేందుకు వాలంటీర్లను నియమించుకునేందుకు సిద్ధమైంది. వాలంటీర్లు రోజుకు రూ.1500 సంపాదించుకునే ఛాన్స్ ఉంది.తెలంగాణలో యాసంగి పంట సర్వేను పూర్తి చేసేలా కేంద్రం గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు వ్యవసాయ శాఖ త్వరగా సర్వే పూర్తి చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా.. నిరుద్యోగులకు చక్కని అవకాశం ఇచ్చింది. 45 రోజుల్లో సర్వే పూర్తి చేసేందుకు గాను ప్రైవేట్ సర్వేయర్లు, వాలంటీర్ల నియామకాలను చేపడుతోంది. ఈ మేరకు గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతను గుర్తించి జిల్లా అధికారులకు వారి వివరాలు అందిస్తున్నారు. ప్రస్తుతమున్న ఏఈవోలతో పంట సర్వే పూర్తి కావాలంటే దాదాపు 3 నెలలకు పైగానే సమయం పట్టే అవకాశం ఉంది.తెలంగాణ వ్యాప్తంగా మట్నత్తం 10,621 గ్రామాల్లో 194. 69 లక్షల సర్వే నెంబర్ల ఉండగా.. ఇందులో 9795 గ్రామాలకు ప్రస్తుతం విలేజ్మ్యాప్ ఉంది. వీటిలోనూ 174.36 లక్షల సర్వే నెంబర్లకు సంబంధించిన పంట భూముల సర్వేను ప్రైవేటు సర్వేయర్లు, వాలంటీర్లకు అప్పగిస్తారు. మిగిలిన 826 గ్రామాల్లోని పోడు భూముల పంట సర్వేను ఏఈవోలకు అప్పగిస్తారు. కొత్తగా రిక్రూట్ చేసుకొనే వాలంటీర్లు, ప్రైవేటు సర్వేయర్లు అదే గ్రామానికి చెందిన వారై ఉండనున్నారు. రోజుకు 150 నుంచి 200 సర్వే నెంబర్ల కలిగిన పంట ఫొటోలు తీసేందుకు టార్గెట్ నిర్దేశించనున్నారు. ఈ సర్వేతో వాలంటీర్లకు రోజుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు సంపాదించుకోవచ్చు.పది రోజులు పనిచేస్తే గ్రామంలో ఉన్న పంటల వివరాలు పూర్తిగా ప్రభుత్వానికి సర్పించవచ్చు. పంట సర్వే కోసం కేంద్రం రూ.30.42 కోట్లు కేటాయించగా.. వానాకాలం సీజన్‌లో పంట సర్వే పూర్తి చేస్తే రూ.2.93 కోట్లు ఖర్చయింది. మిగిలిన డబ్బుతో ప్రైవేటు సర్వేయర్లు, వాలంటీర్లకు ఫొటోకు రూ.7 చొప్పున ఇవ్వనున్నారు. ఇటీవల తెలంగాణకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ చావ్లా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. తాము సూచించిన గడువులో డిజిటల్ సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిపై ఉన్నతాధికారుల్లో భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కొందరు ఏఈవోలతో సాధ్యసాధ్యాలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఏఈవోలు తమతో పాటు ప్రైవేటు సర్వేయర్లు, స్థానికంగా ఉండే వాలంటీర్ల సహాయం తీసుకుంటే 100 శాతం ఖచ్చితమైన సర్వే రిపోర్టు ఇవ్వనున్నారు. దీని ద్వారా పంట సాగు చేసిన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయవచ్చని సూచనలు చేశారు. కాగా, పనిచేసే సామర్థ్యం కలిగిన యువతను ఎంపిక చేసుకోవాలని ఏఈవోలకు అధికారులు సూచించారు. ఒక గ్రామానికి ఒక వాలంటీర్ మాత్రమే ఉండాలి. బీఎస్సీ అగ్రికల్చర్ డిప్లమా లేదా ఏదైనా సైన్సు కోర్సు, ఇంటర్, టెన్త్‌లలో ఏదో ఒకటి ఉత్తీర్ణులుగా ఉండి ఉండాలి. వాలంటీర్లకు మొబైల్ యాప్ వినియోగించే విధానం కూడా తెలియాలి. సెలవులు లేకుండా సర్వే పూర్తయ్యే వరకు పనిచేయాల్సి ఉంటుంది.

## హైదరాబాద్‌లో యూబీఎస్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్.. కొత్తగా 3 వేల మందికి ఉద్యోగాలు

హైదరాబాద్ : నగరంలో మరో అంతర్జాతీయ సంస్థ తమ కంపెనీని విస్తరించింది. అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంకు, ఫైనాన్షియల్ సర్వీసెస్ అందించే యూబీఎస్ కొత్త గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను నగరంలో ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ ద్వారా రానున్న రెండేళ్లలో కొత్తగా 3 వేల మంది నిపుణులకు ఉద్యోగ అవకాశాల కల్పించనున్నారు.హైదరాబాద్ నగరం పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. దేశ, విదేశాలకు తమ సంస్థల కార్యకలపాలను కొనసాగిస్తున్నాయి. తాజాగా.. స్విట్జర్లాండ్‌కు చెందిన అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంకు, ఆర్థిక సేవల సంస్థ యూబీఎస్ తమ కంపెనీని విస్తరించింది. గచ్చిబౌలిలో అత్యాధునిక హంగులతో నూతన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను బుధవారం (ఫిబ్రవరి 11) ప్రారంభించింది. ఈ విస్తరణ ద్వారా వచ్చే రెండేళ్లలో దాదాపు 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు.ఈ కొత్త కేపబిలిటీ సెంటర్ ఏర్పాటుతో అత్యున్నత స్థాయి ఫైనాన్షియల్ టెక్నాలజీ, జీసీసీ కార్యకలాపాలకు హైదరాబాద్ నగరం ఒక ప్రపంచ స్థాయి కేంద్రంగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ప్రస్తుతం తమ సంస్థకు నవీ ముంబయి, పుణె, హైదరాబాద్‌లలో కార్యాలయాలున్నాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇలాంటి రంగాల్లో పనిచేయడానికి హైదరాబాద్‌లోని ఈ కొత్త కేపబిలిటీ సెంటర్ అదనపు వేదికను కల్పిస్తుందని కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు.ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆర్థిక సంస్థలకు హైదరాబాద్ నగరం ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందని అన్నారు. యూబీఎస్ ఇక్కడ కార్యకలాపాలను మరింత విస్తరించడం.. గ్లోబల్ టాలెంట్, ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ నగరంపై ఉన్న విశ్వసనీయతను ప్రతిబింబిస్తోందని తెలిపారు. జీసీసీల కోసం తెలంగాణ బలమైన ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వ విధానాలు, స్థిరత్వంపై అంతర్జాతీయ పరిశ్రమలకు ఉన్న నమ్మకానికి ఈ సెంటర్ విస్తరణ నిదర్శనమని వెల్లడించారు.ఈ విస్తరణను తాము దీర్ఘకాలిక వృద్ధి భాగస్వామ్యంగా చూస్తున్నామని శ్రీధర్ బాబు తెలిపారు. ఇది గ్లోబల్ ఇన్నోవేషన్‌లో హైదరాబాద్ నగర పాత్రను బలోపేతం చేయడమే కాకుండా.. భారత్-స్విట్జర్లాండ్, ఈయూ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలకు దోహదపడుతుందని అన్నారు. యూబీఎస్ రాకతో ప్రపంచంలోని టాప్-10 అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు హైదరాబాద్‌లో తమ ఉనికిని చాటుకున్నట్లయిందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు

## అంబటి రాంబాబుకు షాక్.. బెయిల్ వచ్చింది, విడుదలవుతారని సంబరపడేలోపు.. జైలు బయట రెడీగా ఉన్నారు



అమరావతి :మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మరో పీటీ వారెంట్ జారీ అయ్యింది. గుంటూరు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో సత్తెనపల్లిలో నమోదైన కేసుకు సంబంధించి పోలీసులు పీటీ వారెంట్ వేశారు. 2023లో సత్తెనపల్లిలో సంక్రాంతి లక్కీ డ్రా పేరుతో అంబటి వసూళ్లు చేశారని ఆరోపణలతో కేసు నమోదైంది. బెయిల్‌పై అంబటి రాంబాబు జైలు నుంచి విడుదలవుతారని అనుకుంటున్న వేళ మరో కేసు నమోదైంది.మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబును వరుసగా కష్టాలు వెంటాడుతున్నాయి. బెయిల్ వచ్చిందని ఆనందపడే లోపు మరో సమస్య వచ్చి పడింది. అంబటిపై మరో కేసులో తాజాగా మరో పీటీ వారెంట్ జారీ అయ్యింది. గత ప్రభుత్వ హయాంలో రాంబాబు మంత్రిగా పనిచేశారు.. అయితే ఆయన ప్రాతినిధ్యం వహించిన సత్తెనపల్లి నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాల పేరుతో అక్రమ వసూళ్లు చేశారని కేసు నమోదైంది. అయితే ఈ కేసులో తాజాగా గుంటూరులోని కోర్టు బుధవారం పీటీ వారెంట్ జారీ చేసి ఈ నెల 18లోగా కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది. వాస్తవానికి అంబటిపై గుంటూరులో నమోదైన కేసులో బుధవారం బెయిల్ రాగా.. అంబటి అనుచరులు సంబరాలు చేశారు. అయితే ఇంతలోనే మరో పీటీ వారెంట్ రావడంతో డీలపడ్డారు.అంబటి రాంబాబుమంత్రి హోదాలో సత్తెనపల్లిలో 2023 జనవరిలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అయితే నియోజకవర్గం పరిధిలో వాలంటీర్లతో పింఛన్ లబ్ధిదారుల నుంచి రూ.200 చొప్పున తీసుకుని రెండు లాటరీ టికెట్లు ఇచ్చారు. సంక్రాంతి రోజు లాటరీ తీసి బహుమతుల్ని పంపిణీ చేశారు. ఇలా లాటరీలు తీయడం చట్టవిరుద్ధమని జనసేన పార్టీ నేత గాదె వెంకటేశ్వరరావు కోర్టును ఆశ్రయించడంతో.. రాంబాబుతో పాటు మరికొందరిపై సత్తెనపల్లి టౌన్ పోలీసులు.. 2023 జనవరి 16న కేసు నమోదు చేశారు. ఆ కేసులోనే తాజాగా పీటీ వారెంట్ జారీ అయ్యింది. ఈ నెల 18లోగా ఆయన్ను కోర్టులో హాజరుపరుస్తారు.ముఖ్యమంత్రి చంద్రబాబును దూషించిన కేసులో అంబటికి బెయిల్ వచ్చేసింది. అలాగే పట్టాభిపురం పోలీసులపై దౌర్జన్యం చేశారనే కేసులో రిమాండ్ విధించగా.. ఆ కేసులో బుధవారం బెయిల్ వచ్చేసింది. ఆ బెయిల్ పత్రాలను తీసుకుని లాయర్లు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు వెళ్లారు. ఇంతలో సత్తెనపల్లి సంక్రాంతి సంబరాల కేసులో పీటీ వారెంట్‌తో పోలీసులు జైలు దగ్గరకు వెళ్లడంతో అంబటి రాంబాబు విడుదల మళ్లీ వాయిదా పడింది. అంబటి రాంబాబుపై 35 వరకు కేసులు నమోదైనట్లు తెలుస్తోంది. ఆయన ఈ కేసుల్ని క్వాష్ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో వరుసగా పీటీ వారెంట్‌లు తలనొప్పిగా మారాయి.. ఆయన విడుదల వాయిదా పడింది.:

## జగన్‌ను కలిసిన కొద్దిసేపటికే ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ట్విస్ట్.. పెద్ద బాంబే పేల్చారుగా

అమరావతి :ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీ ఆవరణలో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. వైటస్సార్‌సీపీ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాజీ సీఎం జగన్‌ను కలిశారు. ఇద్దరు నేతలు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అయితే కొద్దిసేపటి తర్వాత ఎమ్మెల్సీ దువ్వాడ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ జగన్ తనకు పోటీచేసే అవకాశం ఇవ్వకపోతే సొంతంగా పోటీచేస్తాను అన్నారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. వైఎస్ జగన్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ గేట్ నంబర్ 4 వద్ద ప్లకార్డులు పట్టుకుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ .. వైఎస్ జగన్ పక్కనే కనిపించి వార్తల్లో నిలిచారు. అయితే జగన్ దువ్వాడ శ్రీనును పలకరించారు.. దువ్వాడ జగన్ కాళ్లకు నమస్కారం చేశారు. అప్పుడు జగన్ భుజం తట్టారు.. సినిమా హీరోలా చేస్న్?న్నావా.. వ్యాపారాలు బానే ఉన్నాయా అని ఆరా తీశారు. కుటుంబ వ్యవహారాల గురించి అడిగారట. తాను వ్యక్తిగతమైన అంశాలను పరిష్కరించుకుంటున్నానని చెప్పారట. ఏం చేద్దామనుకుంటున్నావ్ అని జగన్ ప్రశ్నించగా.. 'మీరు ఏం చెబితే అదే' అన్నారట దువ్వాడ. ఒకసారి కలిసి మాట్లాడతానని శ్రీనివాస్ చెప్పగా.. చూద్దామంటూ జగన్ వెళ్లిపోయారట.అయితే ఆ తర్వాత దువ్వాడ శ్రీనివాస్ లాబీల్లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారట. 'నేను తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశంలో భక్తుల వైపే ఉంటాను' అని చెప్పారట. ఒకవేళ వైఎస్సార్‌సీపీ సస్పెన్షన్ ఎత్తేయకపోతే ఏం చేస్తారని మీడియా ప్రతినిధులు దువ్వాడను ప్రశ్నించారట. ఎన్నికలకు సమయం ఇంకా ఉందని.. ఒకవే జగన్ అవకాశం ఇవ్వకపోతే తాను స్వంత్రంగా పోటీ చేస్తానని చెప్పారట. ప్రజా సమస్యలపై శాసనమండలిలో తన వాయిస్ వినిపిస్తానని దువ్వాడ చెప్పారట. పీపీపీ విధానంలో మెండికల్ కాలేజీలు నిర్వహించాల్సిన అవసరం లేదన్నారట. తాను త్వరలోనే జగన్‌ను కలిస్తానని కూడా చెప్పారట.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలి రోజే ఏపీలో పొలిటికల్ హీట్ పెరిగింది. 'ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం' అంటూ వైఎస్ జగన్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ సభ్యులు అసెంబ్లీ ముందు నిరసనకు దిగారు. 'ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వరు.. కుప్పకూలిన శాంతిభద్రతలపై నిలదీయనివ్వరు' అంటూ ఫ్లెక్సీలు ప్రదర్శించారు. అటు.. సభలో గవర్నర్ ప్రసంగం ప్రారంభమైన కొద్దిసేపటికే వైసీపీ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలంటూ నినాదాలు చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలని కోరారు. ఈ గందరగోళం మధ్యే గవర్నర్ అబ్దుల్ నజీర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఎన్నో మార్పులు, పరిణామాలను చవిచూసిందని గవర్నర్ నజీర్ అన్నారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధికి నాటి ప్రభుత్వం కృషి



చేసిందని చెప్పారు. 2019లో జరిగిన ప్రభుత్వ మార్పు రాష్ట్ర పురోగతికి విఘాతం కలిగించిందన్నారు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయని చెప్పారు. గత చేదు అనుభవాలతో విసిగి వేసారిన ప్రజలు.. కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, గత 19 నెలలుగా తమ ప్రభుత్వం పునరుద్ధరణ దశ నుంచి ప్రగతి పథం వైపు పయనిస్తోందని గవర్నర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగానే జగన్‌తో పాటు వైసీపీ సభ్యులందరూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అసెంబ్లీ గేటు ముందు ఆందోళనకు దిగారు.

## ఏపీలో నలుగురు మంత్రులకు బెదిరింపులు.. అందులో ఓ మొబైల్ నంబర్, ఎవరిదో తెలిసి



అమరావతి : ఏపీలో మంత్రులకు బెదిరింపుల లేఖలు వచ్చాయి. మావోయిస్టుల పేరుతో లేఖలు ఏకంగా మంత్రుల పేషీలకు రావడం కలకలం రేపింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఈ లేఖలకు సంబంధించి ఓ మొబైల్ నంబర్‌ను గుర్తించారు. వెంటనే ఆ నంబర్‌కు కాల్ చేసి ఆరా తీస్తే.. తెలంగాణకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా తన నంబర్ ఇచ్చారని చెప్పుకొచ్చారట.ఏపీలో నలుగురు మంత్రులకు బెదిరింపులు రావడం కలకలం రేపింది. అసెంబ్లీ లాబీల్లో ఈ అంశం గురించి చర్చ జరిగింది. లాబీల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ అంశంపై ఆరా తీశారు. బెదిరింపు లేఖలు వచ్చాయంట కదా అంటూ చర్చించారు. మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్‌లకు బెదిరింపు లేఖలు వచ్చాయి. 'మీ లైఫ్ డేంజర్‌లో ఉంది. మీపైన, మీ కుటుంబసభ్యులపైన మావోయిస్టులు త్వరలో దాడి చేస్తారు.. జాగ్రత్త' అంటూ లేఖల్లో పేర్కొన్నారు. మావోయిస్టుల నుంచి బెదిరింపు లేఖలు వచ్చినట్లు మంత్రి దుర్గేష్ అసెంబ్లీ లాబీల్లో చెప్పుకొచ్చారు. ఈ లేఖ తన ఆఫీసుకు వచ్చిందని.. తన కుటుంబం ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. వెంటనే సచివాలయంలో ఉన్న తనకు ఫోన్ చేసి మాట్లాడారన్నారు. ఈ లేఖ గురించి బయట నుంచి కొంతమంది కాల్స్ చేశారన్నారు.తనకు వచ్చిన బెదిరింపుల లేఖ మావోయిస్టులు పంపినట్లు లేదన్నారు మంత్రి కందుల దుర్గేష్. తాను పర్యాటకశాఖ మంత్రిగా ఉన్నానని.. తన శాఖ చాలా చిన్నది అన్నారు. ఇక్కడ డబ్బుల వ్యవహారం ఏముంటందని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు. మరోవైపు మంత్రులు దుర్గేష్, కొల్లు రవీంద్ర, సత్యప్రసాద్, సత్యకుమార్‌లకు బెదిరింపు లేఖలు రావడంపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెల 9న మంత్రులకు లేఖలు వచ్చాయి.. 10న వీటిని తీసి చూడగా మంత్రుల్ని హెచ్చరించినట్లు గుర్తించారు.అయితే పోలీసులు ప్రాథమికంగా ఈ బెదిరింపుల లేఖలు ఆకతాయిల పనిగా గుర్తించాట. అయితే మరింతగా దర్యాప్తు చేసేందుకు కేసు నమోదు చేశారట. అయితే ఆ లేఖలో ఉన్న మొబైల్ నంబర్‌కు కాల్ చేసి మాట్లాడితే.. తెలంగాణకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఎవరో తన నంబరును బెదిరింపు లేఖలో ఇచ్చారని ఆ వ్యక్తి చెప్పారట. ఈ మేరకు పోలీసులు ఈ బెదిరింపు లేఖల వ్యవహారంపై ఆరా తీస్తున్నారు.. పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుంచి సమాచారం సేకరించే పనిలో ఉన్నారు. మొత్తం మీద మంత్రులకు బెదిరింపుల లేఖల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ తరలింపు.. ఆ నగరం నుంచి శివారు ప్రాంతానికి షిఫ్టింగ్!

అమరావతి : ఒంగోలు బస్టాండ్ తరలింపు ప్రతిపాద తెరపైకి వచ్చింది. నగరంలో ట్రాఫిక్ సమ్యలు పెరగడంతో బస్టాండ్‌ను శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించారు. ఒంగోలు కార్పొరేషన్ సమావేశంలో ఎమ్మెల్యే ఈ అంశాన్ని ప్రస్తావించారు. నగర శివారు ప్రాంతంలో బస్టాండ్‌ను ఏర్పాటు చేస్తే బావుంటుంది అన్నారు. అయితే ఒంగోలు శివారు ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ప్రజలు ఇబ్బందిపడతారని కొందరి వాదన. అయితే ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే నిర్ణయం ఉంటుందంటున్నారు.ప్రకాశం జిల్లా ఒంగోలులో ట్రాఫిక్ రద్దీ పెరిగింది.. దీంతో రోడ్లను విస్తరించాలని నిర్ణయించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ కసరత్తు మొదలైంది. ట్రంక్ రోడ్డు విస్తరణ కోసం అధికారులు భవనాల యజమానులకు నోటీసులు కూడా జారీ చేశారు.. మరికొన్ని రోడ్లను కూడా త్వరలోనే విస్తరించేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే ఒంగోలులో బస్టాండ్ సెంటర్‌తో పాటుగా మరికొన్ని చోట్ల ట్రాఫిక్ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్ నగరం నడిబొడ్డున ఉండటం,




బస్సుల రాక పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. బస్టాండ్‌ను నగర శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించగా.. కొందరు మాత్రం ప్రస్తుతం అందరికి అందుబాటులో ఉన్న చోట నుంచి ఊరి చివరకు తరలిస్తే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. నగర శివారు ప్రాంతం కాకుండా ప్రత్యామ్నాయాలను చూడాలని కోరుతున్నారు.ఒంగోలు నగరం మధ్యలో అప్పటి అవసరాలకు తగ్గట్లుగా 11 ఎకరాల్లో బస్టాండ్‌తో పాటుగా గ్యారేజీ కూడా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం బస్సుల రాకపోకలు పెరిగాయి.. రాజధాని ప్రాంతం నుంచి డైలీ సర్వీసుల సంఖ్య పెరిగింది. వీటికి తోడు ఏపీ, తెలంగాణ నుంచి తిరుపతి, బెంగళూరు, చెన్నై వైపు వెళ్లే బస్సుల కూడా వస్తున్నాయి. గతంతో పోలిస్తే ఒంగోలులో రద్దీ పెరిగింది.. బస్టాండ్‌లో మొత్తం 28 ఫ్లాట్‌ఫాంలు ఉంటే.. ప్రతి రోజూ 1500 వరకు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని అంచనాలు ఉన్నాయి. కర్నూలు రోడ్డు, అద్దంకి బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదరవుతున్నాయి. అందుకే ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలని అధికారులకు లేఖ రాశారు.ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌ను నగర శివారులో ఉన్న మార్కెట్ యార్డు దగ్గర పది ఎకరాలు స్థలంలోకి తరలించాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. రెండు రోజుల క్రితం జరిగిన ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే జనార్థన్ రావు ప్రస్తావించారు. బస్టాండ్‌ను అక్కడికి తరలించి.. పీపీపీ విధానంలో అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని కూడా ప్రతిపాదించారు. అలా చేస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందం టున్నారు. అయితే ప్రస్తుతం బస్టాండ్ ఒంగోలుకు మధ్యలో ఉంది.. ఒకవేళ నగర శివారు ప్రాంతానికి తరలిస్తే ప్రయాణికులు, ఒంగోలు పనులపై వచ్చేవారు ఇబ్బందిపడతారంటున్నారు. ప్రయాణి కులు నగరంలో నుంచి ఊరి చివరికి వెళ్లడానికి ఇబ్బంది ఎదురవుతుం దంటున్నారు. అయితే నగరంలో మినీ బస్టాండ్ నిర్మిస్తే సరిపోతుందని.. అప్పుడు నగరంలోని ప్రధాన బస్టాండ్‌పై ఒత్తిడి తగ్గుతుందంటున్నారు. అయితే ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే అంటున్నారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్.

## నేషనల్ హైవే 65 విస్తరణపై కీలక అప్డేట్, ట్రాఫిక్ ఫ్రీ జర్నీ




హైదరాబాద్: తెలంగాణ నుంచి విజయవాడకు కనెక్ట్ చేసే నేషనల్ హైవే 65ను ఆరు వరుసలుగా విస్తరిస్తున్నారు. ఈ మేరకు డీపీఆర్ కూడా సిద్ధం చేశారు. అయితే తాజాగా కొత్త ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈ హైవేను విజయవాడ బెంజ్ సర్కిల్ వరకు విస్తరించాలని ప్రతిపాదించారు. అలాగే విజయవాడ నగరంలో రెండు కొత్త ఫ్లైఓవర్లు నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది.హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవే 65ను నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరిస్తున్నారు. అయితే ఈ జాతీయ రహదారిని తెలంగాణలోని భువనగిరి జిల్లా మల్కాపురం నుంచి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పున్నమిఘాట్ వరకు విస్తరించేందుకు డీపీఆర్ రెడీ చేశారు. తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది.. ఈ హైవేను విజయవాడలోని బెంజ్‌సర్కిల్ వరకు విస్తరించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం నేషనల్ హైవే 65 విజయవాడ పున్నమి ఘాట్ వరకు ఒక పార్ట్‌గా.. బెంజ్‌సర్కిల్ నుంచి మచిలీపట్నం వరకు మరో పార్ట్‌గా ఉంది. అయితే ప్రస్తుతం ఈ రోడ్డును ఒకేలా విస్తరిస్తారు. గతంలో వేర్వేరుగా డీపీఆర్‌లు రూపొందించగా.. తాజాగా రెండిటిని కలిపి ఒకే డీపీఆర్ రూపొందించనున్నారు. ఈ మేరకు విజయవాడలో ఈ నెల 18న స్టేక్ హోల్డర్స్ సమావేశంలో క్లారిటీ వస్తుంది.ఈ హైవేకు సంబంధించి విజయవాడలో రెండు ఫ్లై ఓవర్లు నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది. నగరంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉందని.. అందుకే వీరు ఫ్లైఓవర్లను ప్రతిపాదిస్తున్నారు. కనకదుర్గ ఫ్లైఓవర్ నుంచి బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్‌ను కనెక్ట్ చేసేలా కొత్తగా ఫ్లై ఓవర్ నిర్మించాలంటున్నారు. ఈ కొత్త ఫ్లై ఓవర్ 5 కిలోమీటర్ల పొడవున ఉంటుంది. నగరంలోని బెంజ్‌సర్కిల్ టు గోసాల వరకు ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ మధ్యలో కూడా మరో భారీ ఫ్లైఓవర్ నిర్మించాలంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు రెండు ఫ్లైఓవర్లపై గతంలో జరిగిన సమావేశంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ప్రస్తావించారు.నగరంలోని బెంజ్‌సర్కిల్-గోసాల మధ్యలో ఫ్లై ఓవర్‌కు మెట్రో రైలు ప్రతిపాదన ఇబ్బందిగా మారిందట. గతంలోనే కన్సల్టెన్సీ కూడా అభ్యంతరం తెలిపింది. అయితే హైవే విస్తరణ, ఫ్లై ఓవర్‌కు మెట్రోకు లింక్ పెట్టొద్దనేది వాదన. ఈ ఫ్లైఓవర్లకు సంబంధించి డీపీఆర్‌ను మార్చాలని కోరుతున్నారు. ఈ ఫ్లైఓవర్ల ప్రతిపాదనల్ని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. తెలంగాణ ఎన్‌హెచ్ అధికారులు నేషనల్ హైవే 65ను పర్యవేక్షిస్తున్నారు. అటు విజయవాడ ఎన్‌హెచ్ అధికారులు విజయవాడ-మచిలీపట్నం హైవే డీపీఆర్‌ను తయారు చేస్తున్నారు. అందుకే ఈ రెండు పార్ట్‌లను కలిపి ఒకే డీపీఆర్ చేయాలని భావిస్తున్నారట. ఈ ప్రతిపాదనల్ని ఈ నెల 18న విజయవాడలో జరిగే స్టేక్‌హోల్డర్ల సమావేశంలో ప్రస్తావించాలని భావిస్తున్నారు.

## టోల్ ఫీజు కట్టకుండా లారీ డ్రైవర్ అతి తెలివి.. దెబ్బకు ఆ ఊరి సమస్య వెలుగులోకి!

శ్రీకాకుళం : జిల్లాలో ఓ లారీ డ్రైవర్ టోల్ ఫీజు కట్టకుండా తెలివిగా వ్యవహరించాడు. లారీని మరో మార్గంలోకి తిప్పి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ప్లాన్ అంతా బానే ఉంది కానీ.. చివర్లో ఊహించని ట్విస్ట్ ఎదురైంది. లారీ రైల్వే గేటు దగ్గర ఆగిపోయింది.. వెంటనే స్థానికులు రంగంలోకి దిగి అతి కష్టం మీద లారీని అక్కడి నుంచి ముందుకు తీసుకెళ్లారు.ఓ లారీ డ్రైవర్ అతి తెలివి ప్రదర్శించాడు.. టోల్ ఫీజు చెల్లించకుండా తప్పించుకునేందుకు మాస్టర్ ప్లాన్ వేశాడు. ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యింది.. డ్యామిట్ అనుకున్న ప్లాన్ మొత్తం రివర్స్ అయ్యింది.. పెద్ద సమస్యను తీసుకొచ్చి పెట్టింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వైపు వెళ్లడానికి భారీ లోడ్‌తో ఓ లారీ వచ్చింది. అయితే లక్ష్మీపురం దగ్గర టోల్‌గేట్‌లో ఫీజు చెల్లించకుండా తప్పించుకోవడానికి లారీ డ్రైవర్ తెలివిగా వ్యవహరించాడు. ఆ టోల్‌గేటును తప్పించుకోవడం కోసం.. ఉదయం 6 గంటల సమయంలో లారీతో కాశీబుగ్గ పాత నేషనల్ హైవే మీదుగా వచ్చాడు.అయితే రైల్వేగేటు దాటుతున్న సమయంలో లారీ ఉన్నట్టుండి ఆగిపోయింది. ముందుకు కదలకుండా ఎల్‌సీ గేటు దగ్గరే మొరాయించింది. లారీ డ్రైవర్ ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లారీ ఆగిపోవడంతో రైల్వే గేటు వేయడానికి కూడా వీలు లేకుండాపోయింది. స్పందించిన స్థానికులు.. ఎంతో




కష్టపడి లారీని ముందుకు తోశారు. దాదాపుగా గంటపాటు కష్టపడి అతికష్టం మీద లారీని రైల్వే గేటును దాటించారు. లారీ డ్రైవర్ టోల్ ఫీజు కట్టకుండా తప్పించుకుందాం అనుకుంటే ఇలా సీన్ మొత్తం రివర్స్ అయ్యింది.

**లారీ డ్రైవర్ల అత్యాశ.. పట్టణవాసులకు ఇబ్బంది..**

లక్ష్మీపురం దగ్గర ఉన్న టోల్‌గేట్‌ను తప్పించుకోవడానికి చాలామంది లారీ డ్రైవర్లు ఇదే పని చేస్తున్నారని తెలుస్తోంది. ప్రతి రోజూ కాశీబుగ్గ పాత నేషనల్ హైవే మీదుగా చాలా లారీలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. వాస్తవానికి పట్టణంలోకి లారీల రాకపోకలపై పోలీసులు కొన్ని ఆంక్షలు విధించారు. ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది.. దీంతో ఏవో ముఖ్యమైన కొన్ని లారీలు తప్ప, మిగిలిన లారీలు పట్టణంలోకి రావడానికి వీల్లేదు. పోలీసుల ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ, చాలా మంది లారీ డ్రైవర్లు టోల్ గేట్ ఫీజు తప్పించుకునేందుకు పట్టణం మీదుగా వెళ్తున్నారు. పోలీసుల ఆంక్షల్ని ఎవరూ పాటించడం లేదని స్థానికులు చెబుతున్నారు.ఇలా టోల్ ఫీజు తప్పించుకునే క్రమంలోనే.. పట్టణంలోకి వచ్చిన లారీ వల్ల కొద్దిసేపు ఇబ్బంది ఎదురైంది. లారీ ఆగిన సమయంలో అటుగా రైలు వచ్చి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేది. పట్టణంలోకి వచ్చే లారీల కారణంగా ట్రాఫిక్ సమస్యలు పెరగడంతోపాటు.. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసు యంత్రాంగం రంగంలోకి దిగి టౌన్‌లోకి లారీలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఏపీలో ఆ ప్రభుత్వ ఉద్యోగులందరిపై వేటు.. వారిని ఉద్యోగాల నుంచి తొలగింపు!

అమరావతి :పల్నాడు జిల్లా మెప్మాలో జరిగిన అవినీతి వ్యవహారంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కలెక్టర్ ఆదేశాలతో 8మంది మెప్మా ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. మెప్మాలో ఏకంగా రూ.4 కోట్ల అవినీతి జరిగినట్లు గుర్తించి ఈ చర్యలు తీసుకున్నారు. మరోవైపు ఏపీలో 56మంది డాక్టర్లకు ప్రభుత్వం షోకాజు నోటీసులు జారీ చేసింది. ఇదే ఫైనల్ వార్నింగ్ అని.. ఈసారి హద్దు దాటితే విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.పల్నాడు జిల్లాలో 8మంది ఉదో?్యగులపై వేటు పడింది. కలెక్టర్ ఆదేశాలతో 8మంది మెప్మా ఉద్యోగుల్ని సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు ఉద్యోగులు రాజకీయ నేతలతో కలిసి నకిలీ గ్రూపుల్ని ఏర్పాటు చేసి అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఏకంగా రూ.4 కోట్ల మేర రుణాలు తీసుకుని అవినీతి చేసినట్లు తేలింది. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా సీఎం చంద్రబాబుకు ఈ అవినీతి గురించి వివరించారు. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడితో ఆగకుండా వారి నుంచి డబ్బులు రికవరీ కాకపోతే ఆస్తులు స్వాధీనం చేసుకోవాలన్నారు.సీఎం చంద్రబాబు ఆదేశాలతో కలెక్టర్ మెప్మా ఉద్యోగుల్ని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. చిలకలూరిపేట కమ్యూనిటీ ఆర్గనైజర్ మల్లికార్జునరావు, నరసరావుపేట కమ్యూనిటీ ఆర్గనైజర్ భూదేవి, గురజాల కమ్యూనిటీ ఆర్గనైజర్ .శ్రీనివాసరావు, పిడుగురాళ్లకు చెందిన కమ్యూనిటీ ఆర్గనైజర్ బాలాంజనేయులు, నరసరావుపేట మెప్మా ఆఫీసులో సిటీ మిషన్ మేనేజర్ తుమ్మా దీప, కమ్యూనిటీ ఆర్గనైజర్ విజయ ప్రణతి, సిటీమిషన్ మేనేజర్ జి.శ్రీనివాసరావు (పిడుగురాళ్ల), సిటీ మిషన్ మేనేజర్ ఉమర్‌వలి (వినుకొండ)లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.మరోవైపు 56మంది డాక్టర్లపై వైద్యారోగ్యశాఖ చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొన్నేళ్లుగా వీరంతా విధులకు హాజరుకావడం లేదు.. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. దీంతో ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. వీరందరిని విధుల నుంచి తొలగించాలని ప్రాథమి కంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే ఈలోపు ఈ నెల 21లోగా విజయవాడలోని డీఎంఈ కార్యాలయానికి స్వయంగా వెల్లి లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని సూచించారు. ఒకవేళ వెళ్లకపోతే నిబంధనల మేరకు విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. డాక్టర్లు స్వయంగా రాజీనామా చేసినట్లుగా భావిస్తామంటున్నారు. మొత్తం 56మందిలో 9మంది అసోసియేట్ ప్రొఫెసర్లు, 45 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. ఈ 56మంది డాక్టర్లకు చివరి అవకాశంగా షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## ఏపీలోని ఆ జిల్లాలో కొత్త ఎయిర్‌పోర్ట్.. డ్రోన్ ఓఎల్ఎస్ సర్వే పూర్తి, కీలక అప్డేట్

నెల్లూరు : జిల్లా దగదర్తిలో కొత్తగా ఎయిర్‌పోర్ట్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే భూ సేకరణ చేసిన అధికారులు.. తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ రంగంలోకి దిగింది. దగదర్తి విమానాశ్రయ భూముల్లో డ్రోన్ సాయంతో ఓఎల్ఎస్ సర్వే చేసింది. ఈ మేరకు ఈ సర్వే రిపోర్ట్ పరిశీలించిన తర్వాత పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఎయిర్‌పోర్టులపై ఫోకస్ పెట్టింది.. కేంద్రం సాయంతో ఈ పనుల్ని వేగవంతం చేసింది. తాజాగా నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ విమానాశ్రయానికి సంబంధించిన భూముల్లో ఓఎల్ఎస్ సర్వే చేసింది.. ఈ భూముల్ని డ్రోన్ ద్వారా పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ దగదర్తి విమానాశ్రయానికి సంబంధించి.. గతేడాది ఫిబ్రవరిలో భూముల్ని పరిశీలించింది. అయితే ఈ భూములకు సంబంధించి కొన్ని ఇబ్బందుల్ని ఆ టీమ్ గుర్తించింది. అప్పుడే ఆబ్‌స్టికల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (ఓఎల్ఎస్) చేస్తామని తెలిపింది.. ఆ తర్వాత ఓ రిపోర్ట్ ఇస్తామని చెప్పింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి వచ్చిన ఆదేశాలతో డ్రోన్ సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీమ్‌కు స్థానికంగా ఉండే అధికారులు అవసరమైన సాయం చేస్తున్నారు.ఈ ఓఎల్ఎస్ సర్వేలో భాగంగా విమానాశ్రయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశీలిస్తారు. అసలు ఆ ప్రాంతం విమానాల రాకపోకలకు సురక్షితమేనా, కాదా క్లారిటీకి వస్తారు. ఈ సర్వే తర్వాత.. విమానాశ్రయం భూముల్లో గుర్తించిన అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు ఓ నిర్ణయం తీసుకుంటారు. గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ భూముల్ని పరిశీలించడానికి వచ్చిన సమయంలో.. ప్రధానంగా మూడు అంశాలను గుర్తించినట్లు తెలుస్తోంది.

## బ్రిటన్ పార్లమెంటులో సీటు దక్కించుకున్న సిద్దిపేట యువకుడు.. అసలెవరీ ఉదయ్ నాగరాజు?

హైదరాబాద్: తెలంగాణలోని ఓ సాధారణ కుటుంబంలో పుట్టిన ఓ యువకుడు.. బ్రిటన్ పార్లమెంటులో అడుగు పెట్టి ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్య పరిచారు. ముఖ్యంగా సిద్ధిపేట జిల్లాలోని ఓ చిన్న గ్రామం నుంచి ప్రయాణాన్ని మొదలు పెట్టి.. నేడు బ్రిటన్ పార్లమెంటు ఎగువ సభ అయిన 'హౌస్ ఆఫ్ లార్డ్స్'లో సభ్యుడిగా నిలిచి చరిత్ర సృష్టించారు. భగవద్గీతపై ప్రమాణం చేసి మరీ పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతేకాదండోయ్.. బ్రిటీష్ పార్లమెంటులో అడుగు పెట్టిన తొలి వ్యక్తిగా కూడా ఈయన రికార్డు సాధించారు. మరి ఆ వ్యక్తి ఎవరు, అతడి కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం పదండి.శతాబ్దాల చరిత్ర కలిగిన బ్రిటన్ పార్లమెంట్‌లో ఒక సామాన్య తెలంగాణ యువకుడు అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన ఉదయ్ నాగరాజు బ్రిటిష్ పార్లమెంట్ ఎగువ సభ అయిన 'హౌస్ ఆఫ్ లార్డ్స్'లో జీవితకాల సభ్యుడి (లైఫ్ పీర్)గా నియమితులు అయ్యారు. బుధవారం లండన్‌లో జరిగిన ఈ చారిత్రాత్మక వేడుకలో ఆయన బ్రిటిష్ సంప్రదాయం ప్రకారం ముదురు ఎరుపు రంగు గౌను ధరించి.. భారతీయ మూలాలను స్మరిస్తూ భగవద్గీతపై ప్రమాణం చేశారు.

**శనిగరం నుంచి లండన్ వరకు..**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన 46 ఏళ్ల ఉదయ్ నాగరాజు.. ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో




జన్మించారు. అయితే ముందు నుంచీ చదువుపై అమితమైన ఆసక్తి కల్గిన ఈయన.. వరంగల్, హైదారాబాద్ వంటి ప్రాంతాల్లో విద్యను అభ్యసించారు. సుమారు 25 ఏళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం బ్రిటన్ వెల్లిన ఆయన.. లండన్ యూనివర్శిటీ కాలేజీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ పూర్తి చేశారు. ఆపై అక్కడే స్థిరపడి సామాజిక, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేశారు.

**ప్రధాని సిఫార్సు.. రాజు ఆమోదం**

ముఖ్యంగా రెండేళ్ల క్రితం జరిగిన బ్రిటిష్ పార్లమెంట్ ఎన్నికల్లో ఉదయ్ నాగరాజు నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నియోజకవర్గం నుంచి లేబర్ పార్టీ తరఫున పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకున్నప్పటికీ.. ఆయన మేధస్సుకు, ప్రజా సేవకు ముగ్ధులైన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆయన పేరును ఎగువ సభకు సిఫార్సు చేశారు. దీనిని ఆమోదించిన కింగ్ చార్లెస్-3.. ఆయనను జీవితకాల సభ్యుడిగా నియమించారు. ఈక్రమంలోనే ఆయన బుధవారం రోజు భగవద్గీతపై ప్రమాణం చేసి మరీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈక్రమంలోనే బ్రిటన్ రాజ్యాంగ సంప్రదాయం ప్రకారం ఆయనకు 'బారోన్ నాగరాజు ఆఫ్ బ్లూమ్స్‌బరీ' అనే బిరుదును ఇచ్చారు. ఈ హోదా పొందిన అతి పిన్న వయస్కులైన భారతీయుల్లో ఉదయ్ నాగరాజు ఒకరు కావడం విశేషం.ఉదయ్ నాగరాజు కేవలం రాజకీయాలకే పరిమితం కాలేదు. యువతలో నైతిక నాయకత్వాన్ని పెంపొందించడం కోసం 'మహాత్మాగాంధీ ఫ్యూచర్ లీడర్స్ ప్రోగామ్'ను స్థాపించారు. గాంధేయ సిద్ధాంతాలను, సామాజిక న్యాయాన్ని ప్రచారం చేయడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. అదే సమయంలో భవిష్యత్తు సాంకేతికత అయిన కృత్రిమ మేధపై కూడా ఆయనకు అపారమైన పట్టు ఉంది. 'ఏఐ పాలసీ ల్యాబ్స్' సంస్థ ద్వారా కృత్రిమ మేధ, గ్లోబల్ గవర్నెన్స్ వంటి అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో ఆయన తన గళాన్ని వినిపిస్తున్నారు.

# ఆధార్ కార్డు,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు లేని యానాదులను గుర్తించాలి

రాయల్ జర్నలిజం (చెరుకుపల్లి),ఫిబ్రవరి 12 :



జిల్లాలో ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఇంటి స్థలాలు లేని యానాది కుటుంబాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం ఆరుంబాక పంచాయతీ, కమినేనివారి పాలెం గిరిజన కాలని నందు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజనులకు నిత్యావసర వస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎన్ని యానాది కుటుంబాలు ఉన్నాయని, అందులో ఎంత మందికి ఆధార్,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు ఉన్నాయా లేవాని పూర్తి సర్వే చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిని ఆదేశించారు. మండలాల వారిగా యానాది కుటుంబాలు ఎంత మందికి ఆధార్ కార్డు లేదు,ఎంత మందికి రేషన్ కార్డు, ఎంత మందికి ఇంటి స్థలాలు ఉన్నాయా లేవని సర్వే చేయాలన్నారు. ముఖ్యంగా ఆధార్ కార్డు ఉంటేనే రేషన్ కార్డు వస్తుందని తెలిపారు. ఎంత మందికి ఆధార్ లేదన్న జాబితా తయ్యారు చేసి ఆధార్ క్యాంపు లు పెట్టి ఆధార్ కార్డులు తీయించుటకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారిణి ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని నిరుపేదలైన యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆరుంబాక పంచాయతీ, కమినేనివారి పాలెం గిరిజన కాలని నందు10 యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ యన్.రామలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి అబ్బులు,తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు నారాయణ భట్టు, పంచాయతీ సెక్రటరీ, వి ఆర్ ఓ , యానాది కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఏరియా వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు

- వైద్యశాలలో సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి
- రోగులు పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 12: బాపట్ల అమరజీవి పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దుతున్నామని బాపట్ల ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు. గురువారం ఏరియా వైద్యశాలలో సిబ్బంది పనితీరు, ఎక్సరే, స్కానింగ్, రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేసే గది, ఎమర్జెన్సీ వార్డ్, సాధారణ వార్డులు క్షుణంగా పరిశీలించి వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి సిబ్బంది పనితీరు రోగులతో ప్రవర్తిస్తున్న విధివిధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం వైద్యశాలలో ఓపి శాతం పెరిగిందని చాలామంది ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించి వైద్యశాలలో అందించే నాణ్యమైన మందులను వాడుతూ రోగులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారన్నారు.

**సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలి**

ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను కలిసి సమస్యను తెలపాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే సమస్యను పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతామన్నారు. వైద్యశాలలో 21 మంది నిపుణులైన వైద్యులు ఉన్నారని ఒక్కొక్క ఆరోగ్య సమస్యకు ఆ వైద్యులు సమస్యను బట్టి రోగానికి వైద్యం అందించడంతో పాటు నాణ్యమైన మందులు ఇచ్చి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత తమపై ఉందన్నారు. 21 డాక్టర్ల పర్యవేక్షణలో 89 మంది నర్సుల బాధ్యతతో కూడిన విధి నిర్వహణ చేస్తూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.



**రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవు**

పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు, ఓపి విధానంలో వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చూపించి వారికి సరైన సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తే వారిపై విచారణ చేసి నిర్లక్ష్యం వహించినట్లు రుజువైతే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోగుల పట్ల సిబ్బంది ఓపికతో ఉంటూ సరైన సమాధానం చెప్పి ఆరోగ్యం వంతులుగా చేయాలని సూచనలు చేశారు. రోగులు కూడా విధి నిర్వహణలో ఉన్న వైద్యులను సిబ్బంది పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా దురుసుగా వ్యవహరించకుండా ఒత్తిడి లేని వైద్యాన్ని వైద్యుల నుండి పొందాలని రోగులకు సూచనలు చేశారు.

# ప్రభుత్వం విద్యుత్ చట్ట సవరణ ప్రతిపాదనలు తక్షణమే ఉపసంహరించుకోవాలి




రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 12: కార్మికుల హక్కులను హరించే విద్యుత్ చట్ట సవరణలను ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రీజనల్ సెక్రటరీ ఆర్.సంజీవరావు డిమాండ్ చేశారు. విద్యుత్ చట్ట సవరణ ప్రతిపాదనలు రద్దు చేయాలన్న డిమాండ్ తో ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఒంగోలులోని విద్యుత్ భవన్ ఎదుట భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రీజనల్ సెక్రటరీ ఆర్.సంజీవరావు మాట్లాడుతూ, విద్యుత్ చట్ట సవరణ వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇది కార్మికులకు ఎంతో నష్టం కలిగిస్తుందన్నారు. కార్మికులు ప్రశ్నించకుండా వారి గొంతు నొక్కేందుకే ఇటువంటి చట్టాలను తీసుకువస్తున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కార్మికులతో తరలివచ్చి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 రీజనల్ ప్రెసిడెంట్ హరికృష్ణ మాట్లాడుతూ, విద్యుత్ చట్ట సవరణ 2022 తో వచ్చే నాలుగు కోర్టుల విధానం కార్మికుల ప్రయోజనానికి భగంకరమన్నారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేందుకే ఈ చట్టం తీసుకువస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యుత్ చట్ట సవరణ ప్రతిపాదనలు తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ సెక్రటరీ ఎన్.శర్మ, బి.సురేష్, యు.రవిశంకర్, ఏ.వి.ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 12: మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా 65 శివాలయాలలో ఉత్సవాలు జరుగుతా యని కలెక్టర్ చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. దేవాలయాలలో పూజా కార్యక్రమాల కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరితే సురక్షితమైన విధానంలో క్రమబద్ధంగా నియంత్రణ చేయాలన్నారు. ప్రతి ఆలయంలో క్యూ పద్ధతిని అమలు చేయాలన్నారు. అలాగే విగ్రహాల భద్రత, దొంగతనాలు, తొక్కిసలాటు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు అధికంగా వచ్చే ఆలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆదిపత్యం కొరకు గొడవలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కి సమాచారం



ఇవ్వాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 14, 15, 16 తేదీల వరకు మద్యం దుకాణాలు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఆ మూడు రోజులు మద్యం దుకాణాలు తెరవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 5 వేల నుంచి ఒక లక్ష జనాభా హాజరయ్యే శివాలయాలు ఆరు ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. అమర్తలూరు మండలంలో గోవాడ గ్రామం, రేపల్లె మండలం అడవిపల్లి గ్రామంలో బాల కోటేశ్వర స్వామి దేవాలయం, చిన్నగంజాం మండలం సోపిరాల గ్రామం, చిన్నగంజాం మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం, చండూరు మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం కొల్లూరు మండలం కోటిపల్లి శివాలయాలకు అత్యధిక సంఖ్యలో జనాభా వస్తారన్నారు. ప్రాచుర్యం పొందిన దేవాలయాలున్న ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు దేవాలయాలలో నిర్వహించే ఉత్సవాలపై అధికారులు సమన్వయంతో పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి ఆలయం వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు 200 లీటర్ల సామర్థ్యం ఉండే రెండు డ్రమ్ములకు నీరు నింపి బకెట్లో అందుబాటులో ఉంచాలన్నారు. శివరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ చెప్పారు. ఆలయ ప్రాంగణంలో జాగ్రత్తలు, వెలుపల వైపు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. దేవాలయాల వద్ద శుక్రవారం నుంచి భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. 13వ తేదీ సాయంత్రంలోగా భక్తుల కొరకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బందోబస్తు అవసరమైన చోట అధికారులు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా తప్పనిసరిగా సమన్వయంతో పర్యవేక్షణ చేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డి ఎల్ డి వో లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌కు పాలాభిషేకం




రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 12:

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 1200 కోట్లు విడుదలకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం చీరాలలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, టీఎన్ఎస్ఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు శరత్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డ చేతి సంచులు పంపిణీ



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 12:

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుడు తవ్వా రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు రూ. 9వేలు విలువగల 100 గుడ్డ చేతి సంచులను గ్రౌండ్ నందు గురువారం సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకుండా నిత్యావసర వస్తువులు తెచ్చుకొనుటకు ఈ చేతి సంచులను వాడాలని తెలియజేశారు. కార్యక్రమంలో చారగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకరరావు, మధుసూదనరావు, నారాయణ, రాముడు, సుబ్బారావు, రామారావు, మురళీకృష్ణ, రమణారావు, పుల్లయ్య నాయుడు, రామబ్రహ్మం, దరియా సాహెబ్, చలపతి, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.


# శభాష్ మారుతి ..!



రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 12:

ఫిబ్రవరి 2 నుంచి 7 వరకు మహర్షి దయానంద విశ్వవిద్యాలయం (రోతక్) న్యూఢిల్లీలో జాతీయస్థాయి అథలిటిక్స్ ఛాంపియన్షిప్ స్పెషల్ భారత్ ఒలంపిక్స్ లో సీనియర్ విభాగం షాట్ పుట్ నందు బంగారు పతకం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నూరు విద్యార్థి వెలిది. మారుతి ప్రసన్నకుమార్ గురువారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మారుతిని ఆమె అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పతకాలు పొందుకోవాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ ను కలిసిన వారిలో విద్యార్థి తండ్రి వెంకటేశ్వర్లు, శిక్షకుడు కోనూరి హనుమంతరావు కూడా ఉన్నారు.

# Beer Company Firing 6000 Employees, Here's Why!



It's already known that the volume of job exits and recessions in the United States job market is on a constant rise these days. It is becoming increasingly evident that companies are cutting jobs to align AI and also figure out their balance sheets to the fullest.Now, beer manufacturer Heineken is reportedly planning to cut around 6,000 jobs worldwide as the global beer market shows signs of slowing down.The decision is part of a larger cost control strategy as the company faces weaker demand in several key regions, particularly Europe and North America.The brewer has been dealing with changing consumer behavior, rising prices, and tighter household budgets that are affecting alcohol sales. Younger consumers are also drinking less than previous generations, while many others are shifting toward low alcohol beverages or alternative drinks. These trends have added pressure on traditional beer makers.The layoffs are expected to take place over the next couple of years and may impact both factory workers and corporate staff. Company leadership says the move is aimed at improving productivity, simplifying operations, and redirecting investments toward markets and products that show stronger growth potential.Industry experts believe this step reflects a broader challenge for global beer companies, as they adapt to evolving drinking habits and a more price conscious customer base.The fact that even beer companies are firing such large volume of employees is a matter of great concern to everyone involved and shockingly so as well.

# Bill To End H1B Program Presented In Parliament!




The inevitable has happened as the United States authorities have initiated a new bill that would put an end to the H1B visa program if it gets implemented successfully.Representative Greg Steube of Florida has introduced a new piece of legislation called the EXILE Act, a proposal that aims to significantly reshape the United States immigration system.The bill specifically calls for the complete elimination of the H1B visa program, which currently allows US companies to hire highly skilled foreign professionals in sectors such as information technology, engineering, finance, and healthcare when domestic talent is limited.Steube stated that the objective of the bill is to place American workers first and reduce what he describes as corporate dependence on foreign labor. He has argued that certain companies exploit the existing visa framework to cut labor costs, ultimately affecting job opportunities and wage growth for US citizens.The proposed legislation is expected to trigger intense political and economic debate. Supporters believe ending the program could encourage companies to invest more in training and hiring American workers, potentially strengthening the domestic job market.Critics, however, warn that removing the H1B visa could create serious talent shortages, especially in industries that rely heavily on specialized skills.Many business leaders have repeatedly stressed that foreign professionals play a crucial role in driving innovation, supporting research, and helping US companies remain globally competitive.As the bill moves forward, it is likely to face scrutiny from lawmakers, industry experts, and immigration advocates.

# No Effect Of Trump's $100K Fee On H1B Visa? What's Happening?




It is already known that the Donald Trump administration in the United States has started to impose huge sanctions on the H1B policy. In this context, it was communicated that a massive 100 K dollar fee would be imposed on new H1B applications henceforth.A new research report from the National Bureau of Economic Research says that even if the cost of H1B visas doubles or goes much higher, companies in the United States may still hire foreign workers at nearly the same rate.The main reason is cost savings. Many firms pay H1B workers less than comparable US born employees. That wage difference gives employers a financial incentive to continue hiring foreign talent even when visa fees rise.According to the study, visa fees would need to go extremely high before they start to significantly reduce demand for foreign skilled workers. In practical terms this means that raising fees alone may not be enough to slow down recruitment of H1B workers. The report also points out that hiring decisions are driven by the need for specific skills that are in short supply in the local labor market.If employers cannot easily find qualified workers in the United States, they are likely to absorb higher visa costs as a normal expense of doing business. As a result, wage differences and skill shortages play a bigger role than visa costs in shaping hiring practices.

# Horrifying: US Return Techie Kills Parents Over Money!



In what could be considered an extremely shocking incident, an Indian born software engineer who had recently returned from the United States ended up killing his own parents over money matters.A shocking incident in Bengaluru has left a family devastated and the city talking. A 33-year-old software engineer who had recently returned from the United States allegedly stabbed his parents to death early one morning at their home in Vignan Nagar, near HAL Township. The victims were his father, a retired Navy captain, and his mother, a practising dentist. They were rushed to hospital but were declared dead on arrival.According to police, the accused was taken into custody soon after the attack. Neighbours said there had been tension in the household for some time. Friends and relatives suggest that disputes over money and the son's ambitions may have escalated into the tragic confrontation. He had reportedly been living separately and arguing frequently with his parents.The local police have registered a murder case and are investigating the circumstances that led to such violence. The family's daughter, who lives abroad, has been informed and is expected to come to India. The brutal killing has shocked neighbours and sparked conversations online about family pressure, stress, and the challenges faced by returning professionals trying to balance personal dreams with familial expectations.This shocking incident has left the locals and also the entire population horrified about the nature of crimes that shake up families. This is leading to several debates on social media.


# Telugu Girl Killed By Police In USA: 262 Cr Compensation!



It is already known that a Telugu origin girl named Jaahnavi Kandula was brutally killed in a road accident involving a police officer in Seattle in United States. Now, there's a very big development in connection with this case.In Seattle, United States, the city has agreed to pay USD 29 million, about ?262 crore to the family of 23-year-old Jaahnavi Kandula from India.Jaahnavi was a graduate student studying information systems at Northeastern University in Seattle. She was walking in a marked crosswalk on January 23, 2023, when a Seattle police patrol car hit her and she died. The officer driving was going 74 mph in a 25 mph zone while responding to a drug overdose call.The crash caused strong public anger in the United States and India. The family filed a wrongful death lawsuit against the city and the officer. In court, the city decided to settle and pay USD 29 million to the family now. City officials said they hope this money will give some closure to Jaahnavi's parents and loved ones.The case became even more controversial after a body camera clip of another Seattle police officer was released. In the clip, he is heard laughing and making insensitive comments about Jaahnavi's death, saying her life had "limited value" and joking about a small payout. This sparked protests and criticism of the police department. That officer was later fired and has sued the city for wrongful termination.The officer who hit Jaahnavi was also fired and fined USD 5 000 for negligent driving, but he did not face felony charges.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# మార్క్‌రమ్ మామ.. ఏం గుండె రా నీది!




సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా బుధవారం అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ అతను చూపిన ధైర్యాన్ని కొనియాడుతున్నారు. ముఖ్యంగా డబుల్ సూపర్ ఓవర్‌ను స్పిన్నర్‌తో వేయించడాన్ని ప్రశంసిస్తున్నారు. సాధారణంగా స్పిన్నర్‌కు డెత్ ఓవర్లలోనే బౌలింగ్ ఇవ్వరు.. అలాంటిది మార్క్‌రమ్ ఏకంగా స్పిన్నర్‌తో డబుల్ సూపర్ ఓవర్ వేయించాడు.టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే కనీవీని ఎరుగని రీతిలో సాగిన ఈ మ్యాచ్ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేసింది. ఇరు జట్లు నువ్వా-నేనా అన్నట్లు సమ ఉజ్జీలుగా తలపడటంతో ఒకటి కాదు.. రెండు సూపర్ ఓవర్లతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చాల్సి వచ్చింది. అనుభవంతో సౌతాఫ్రికా డబుల్ సూపర్ ఓవర్‌లో గట్టెక్కగా.. అత్యుత్సాహంతో అఫ్గానిస్థాన్ ఓటమిపాలైంది. ఫలితం ఏదైనా.. విజయం ఎవరిని వరించినా.. ఈ మ్యాచ్ మాత్రం చరిత్రకెక్కింది. అభిమానుల మదిలో చిరస్మరణీయంగా నిలిచిపోయింది.గ్రూప్-డీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రెండో సూపర్ ఓవర్‌ను ఎయిడెన్ మార్క్‌రమ్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌తో వేయించాడు. 23 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకునేందుకు మార్క్‌రమ్.. కేశవ్ మహరాజ్‌ను ఎంచుకోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. మార్క్‌రమ్ ఘోర తప్పిదం చేస్తున్నాడని అంతా అనుకున్నారు. కానీ తొలి బంతిని డాట్ చేసిన మహరాజ్.. రెండో బంతికి నబీని క్యాచ్ ఔట్ చేశాడు. గుర్బాజ్ వరుసగా మూడు సిక్స్‌లు బాది ఉత్కంఠను రేపాడు.ఆఖరి బంతికి అఫ్గాన్ విజయానికి 5 పరుగులు అవసరం కాగా.. మహరాజ్ వైడ్ వేసాడు. దాంతో అదనపు పరుగు రావడంతో పాటు మరో బంతి వేయాల్సి వచ్చింది. కానీ ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా మహరాజ్.. గుర్బాజ్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి సౌతాఫ్రికా విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. అతనిపై కెప్టెన్ మార్క్‌రమ్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు.ఈ క్రమంలోనే మార్క్‌రమ్‌ను క్రికెట్ అభిమానులు కొనియాడుతున్నారు. మహరాజ్‌కు బంతినిచ్చి మ్యాచ్ గెలిపించాడని ప్రశంసిస్తున్నారు. 'మార్క్‌రమ్ మామ.. ఏం గుండె రా నీది'అని అతని ధైర్యాన్ని కొనియాడుతున్నారు. మ్యాచ్ అనంతరం హోస్ట్ రవి శాస్త్రి స్పిన్నర్‌తో డబుల్ సూపర్ ఓవర్ వేయించడంపై ప్రశ్నించగా.. అతన్ని తాను నమ్మానని బదులి చ్చాడు.'సూపర్ ఓవర్‌లో సాధారణంగా ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేసే బౌలర్‌కే బంతిని ఇస్తాం. లూంగి ఎంగిడి ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. చిన్న పొరపాట్లు చేసినా.. మ్యాచ్ చేజారుతుంది. అంతర్జాతీయ స్థాయిలో గెలుపోటముల మధ్య తేడా చాలా తక్కువగా ఉంటుంది. కేశవ్ మహారాజ్ విషయానికొస్తే.. స్పిన్నర్‌గా అంత చిన్న గ్రౌండ్‌లో బౌలింగ్ చేయడం కష్టం. కానీ అతను మా కోసం పని పూర్తి చేస్తాడని మేం నమ్మాం.'అని మార్క్‌రమ్ తెలిపాడు.

# ఇదేం వివక్ష.. టీమిండియాకు ఒక రూల్.. మాకోక రూలా? ఐసీసీపై నమీబియా కెప్టెన్ ఫైర్!

న్యూఢిల్లీ: ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా భారత్‌తో జరగనున్న మ్యాచ్‌కు ముందు రాత్రిపూట ప్రాక్టీస్ సెషన్‌లు లభించకపోవడంపై నమీబియా కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. తమ జట్టుకు ప్రాక్టీస్ షెడ్యూల్స్ కేటాయించడంలో అన్యాయం జరిగిందని, నిర్వాహకులు భారత జట్టుకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించాడు. గురువారం న్యూఢిల్లీ వేదికగా భారత్, నమీబియా మ్యాచ్ జరగాల్సి ఉంది.సోమవారం నెదర్లాండ్స్‌తో తొలి మ్యాచ్ ఆడిన నమీబియాకు భారత్ మ్యాచ్‌కు ముందు రెండు ప్రాక్టీస్ సెషన్స్‌ను పగటి పూటే కేటాయించారు. భారత జట్టుకు మాత్రం రెండు ప్రాక్టీస్ సెషన్లలో రాత్రి వేళలో ఇచ్చారు. ఇరు జట్ల మధ్య గురువారం రాత్రి 7 గంటలకు మ్యాచ్ జరగనుంది. ఫ్లడ్ లైట్స్ వెలుతురులో జరిగే మ్యాచ్‌కు నైట్ ప్రాక్టీస్ సెషన్స్ అవసరమని, కానీ నిర్వాహకులు తమ పట్ల వివక్ష చూపారని ఎరాస్మస్ ఆవేదన వ్యక్తం చేశాడు.బుధవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మీడియా సమావేశంలో ఎరాస్మస్ మాట్లాడుతూ.. నిర్వాహకుల తీరును తప్పుబట్టాడు. 'భారత్‌తో జరగబోయే ఈ నైట్ మ్యాచ్‌కు ముందు మాకు ఒక్క నైట్ ప్రాక్టీస్ సెషన్ కూడా కేటాయించలేదు. కానీ, భారత జట్టుకు మాత్రం రెండు నైట్ సెషన్లు ఇచ్చారు. ఎందుకిలా జరిగిందో నాకు తెలియదు. దీనిపై మీరే ఓ అంచనాకు రావాలి.' అని ఎరాస్మస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు.తమ దేశంలో ఫ్లడ్‌లైట్ల సౌకర్యం ఉన్న స్టేడియాలు లేవని, దాంతో తమ ఆటగాళ్లకు రాత్రిపూట ఆడిన అనుభవం చాలా తక్కువని ఎరాస్మస్ గుర్తుచేశాడు. 'మాకు ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ఆడటం అంతగా అలవాటు లేదు. ఫ్రాంచైజీ లీగ్‌లు ఆడిన కొందరు ఆటగాళ్లకు తప్ప మిగతా వారికి ఇది కొత్త. ఇలాంటి కీలక సమయంలో నైట్ ప్రాక్టీస్ సెషన్ లేకపోవడం మాకు నష్టాన్ని కలిగిస్తుంది.' అని ఎరాస్మన్ ఆవేదన వ్యక్తం చేశాడు.అయితే, ఈ విషయాలను పట్టించుకోకుండా తమ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని ఎరాస్మస్ స్పష్టం చేశాడు.

# ఫ్లాపుల్లో ఉన్న స్టార్ హీరోని బయటపడేసే రియల్ హీరో ఇతడేనా?



అతడు ముసలోడు.. పనైపోయిందని అనుకున్నారు.. కానీ అతడు లేట్ ఏజ్‌లోను భళ్లూక పట్టు పడుతున్నాడు! బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లతో మతులు పోయే ట్రీటిస్తున్నాడు. ఇంతకీ ఈ లేటు వయసు ఘాటు హీరో ఎవరో పరిచయం చేయాలా?బాలీవుడ్ వెటరన్.. ది గ్రేట్ సన్నీడియోల్ గురించే ఇదంతా. వరుస సీక్వెల్స్‌తో దుమ్ము లేపుతున్న సీనియర్ హీరో సన్నీడియోల్ ఇటీవలే -బార్డర్ 2-తోను బంపర్ హిట్టు కొట్టాడు. ఇంతకుముందు గద్దర్ 2 అతడి కెరీర్ కంబ్యాక్ అవ్వడానికి బిగ్ బూస్ట్ ఇచ్చింది. పూర్తిగా డియోల్ శకం ముగిసింది! అనుకుంటున్న తరుణంలో కొన్నేళ్ల పాటు బయటి ప్రపంచానికి కనిపించని సన్నీడియోల్.. ఉన్నట్టుండి గద్దర్ 2 తో సక్సెస్ ట్రీక్ లోకి దూసుకొచ్చాడు. గద్దర్ 2 చిత్రం 500కోట్ల క్లబ్ లో చేరింది. ఇప్పుడు మరో సీక్వెల్ చిత్రం బోర్డర్ 2 కూడా ఏకంగా 400కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం.ఇలాంటి తరుణంలో ఇప్పుడు అతడు నటించిన లాహోర్ సీక్వెల్ -లాహోర్ 1947- విడుదలకు సిద్ధమవుతోంది. లేటు వయసులో దుమ్ము లేపుతున్న స్టార్ హీరో ఈసారి తన స్నేహితుడు అమీర్ ఖాన్ తో కలిసి పని చేస్తుండడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టి -లాహోర్ 1947-పైనే ఉంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. అతడిని మళ్ళీ ఫామ్‌లోకి వచ్చిన మాస్ హీరో సన్నీ డియోల్ గట్టెక్కిస్తాడా? అనేది ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమీర్ ఖాన్‌కు ఇది చాలా కీలకమైన సినిమా. -లాల్ సింగ్ చడ్డా- ఫ్లాప్ తర్వాత అమీర్ నిర్మాతగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. లాహోర్ సీక్వెల్ కి రాజ్ కుమార్ సంతోషి దర్శకత్వం వహిస్తుండటంతో దీనిపై మరిన్ని అంచనాలు పెరిగాయి. ఇక సన్నీ డియోల్ - రాజ్‌కుమార్ సంతోషి కాంబినేషన్ (ఘాయల్, ఘాతక్, దామిని) అంటేనే బాక్సాఫీస్ వద్ద ఒక సెన్సేషన్. దానికి అమీర్ ఖాన్ నిర్మాణ విలువలు తోడవ్వడం సినిమాపై భారీ అంచనాలను పెంచింది.గద్దర్ 2తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సన్నీ డియోల్ -బోర్డర్ 2-తోను మరో బ్లాక్ బస్టర్ కొట్టారు. ఇప్పుడు -లాహోర్ 1947- కూడా హిట్ అయితే పీరియడ్ డ్రామాతో అతడు హ్యాట్రిక్ కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ సినిమా ఆగస్టు 13న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల కానుంది. దేశభక్తి నేపథ్యంలో సాగే సినిమాలకు ఆగస్ట్ 15 మంచి సీజన్. -గద్దర్ 2- కూడా ఇదే సమయంలో వచ్చి రికార్డులు సృష్టించింది. అందువల్ల ఇప్పుడు లాహోర్ సీక్వెల్ కూడా ఘనవిజయం సాధిస్తుందని భావిస్తున్నారు. ఈ చిత్రంతో చాలా కాలం తర్వాత ప్రీతి జింటా రీఎంట్రీ ఇస్తుండటం ప్రేక్షకుల్లో మరో ఆకర్షణగా మారింది. విభజన కాలం నాటి ఎమోషనల్ పీరియడ్ డ్రామాలో ప్రీతి పాత్ర ఏమిటన్నది వేచి చూడాలి.వరుస బ్లాక్ బస్టర్లతో దూకుడు మీద ఉన్న సన్నీడియోల్.. ఫ్లాపుల్లో ఉన్న తన స్నేహితుడు అమీర్ ఖాన్ జాతకం మార్చేస్తాడని అంతా భావిస్తున్నారు. అమీర్ ఖాన్ లాహోర్ 1947 చిత్రానికి కేవలం నిర్మాతగానే కాకుండా, ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనిపిస్తారని టాక్ ఉంది. కంటెంట్ మీద విపరీతమైన పట్టున్న రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించడం ప్లస్ కాగా, సన్నీ డియోల్ మాస్ ఇమేజ్‌ను సరిగ్గా వాడుకుంటే ఇది అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్‌కు పూర్వ వైభవం తీసుకురావడం ఖాయమని అంచనా వేస్తున్నారు. 60 ప్లస్ వయసులోనూ బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొడుతూ డియోల్ సాబ్ నిజంగా ఆదర్శంగా మారారు.

# మళ్లీ రేస్‌కు రెడీ అవుతున్న కళ్యాణ్‌రామ్!





కెరీర్ ప్రారంభం నుంచి న్యూ టాలెంట్‌ని ఎంకరేజ్ చేస్తూ వస్తున్నారు హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఈ ప్రయాణంలో బ్లాక్ బస్టర్ హిట్‌లతో పాటు భారీ డిజాస్టర్లని కూడా చవి చూశారు. అయినా సరే కొత్త టాలెంట్‌ని ఎంకరేజ్ చేయడం మాత్రం ఆపలేదు. అతనొక్కడే, హరే రామ్, పటాస్ వంటి సినిమాలతో టాలెంటెడ్ డైరెక్టర్స్‌ని ఇండస్ట్రీకి అందించారు.కళ్యాణ్ రామ్ పరిచయం చేసిన అనిల్ రావిపూడి ఇప్పుడు వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకుంటూ హిట్ మెషీన్ అనిపించుకుంటున్నారు.ఇదే తరహాలో మరి కొంత మంది డైరెక్టర్లని పరిచయం చేశారు కానీ పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. దీంతో ఫ్లాపులు ఎదుర్కోవాల్సి వచ్చింది. -బింబిసార-తో వశిష్టని దర్శకుడిగా పరిచయం చేసి సూపర్ హిట్ అందుకున్నారు. మళ్లీ ట్రాక్‌లోకి వచ్చారు. ఆ తరువాత కూడా ముగ్గురు కొత్త డైరెక్టర్లని పరిచయం చేస్తూ కళ్యాణ్ రామ్ చేసిన ప్రయోగాలు -అమిగోస్-, ది డెవిల్, అర్జున్ సన్నాఫ్ వైజయంతీ తీవ్ర నిరాశకు గురి చేశాయి. సక్సెస్ అవుతాయని కళ్యాణ్ రామ్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేకపోయాయి.దీంతో దాదాపు ఏడాది బ్రేక్ ఇచ్చిన కళ్యాణ్ రామ్ మళ్లీ రేస్‌కు రెడీ అవుతున్నాడు. ఈ సారి కూడా మరో కొత్త దర్శకుడికి అవకాశం ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. కళ్యాణ్ రామ్ దర్శకుడిగా పరిచయం చేయబోతున్నది మరెవరినో కాదు పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించి రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన పుష్ప, పుష్ప 2 చిత్రాలకు డైలాగ్స్ అందించిన రైటర్ శ్రీకాంత్ విస్సా ని దర్శకుడిగా పరిచయం చేయబోతున్నాడు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఆల్ రెడీ స్టార్ట్ అయింది.ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని అర్జున్ సన్నాఫ్ వైజయంతీ ముప్పా అశోక్ వర్ధన్ నిర్మించబోతున్నాడని తెలిసింది. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ -పుష్ప-తో పాటు పలు హిట్ సినిమాలకు డైలాగ్స్ అందించిన శ్రీకాంత్ విస్సా చెప్పిన కథ నందమూరి కళ్యాణ్‌రామ్‌కు ఎంతగానో నచ్చిందట. గత ఏడాది ఎండింగ్‌లోనే ఈ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పినా షూటింగ్‌ని మాత్రం 2026లోనే మొదలు పెట్టాలని ఇన్ని రోజులు ఆగారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక అప్ డేట్‌ని రిలీజ్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. హిట్ సినిమాల రైటర్గా పేరు తెచ్చుకున్న శ్రీకాంత్ విస్సా ఈ సినిమాతో నందమూరి కళ్యాణ్ రామ్‌ని మళ్లీ రేస్‌లోకి తీసుకొస్తాడా అన్నది వేచి చూడాల్సిందే.

# రుక్మిణి టాలీవుడ్‌కు మరో రష్మిక అవుతుందా?



కన్నడ భామలకు తెలుగులో మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. ఛలో మూవీతో టాలీవుడ్‌లోకి ప్రవేశించిన రష్మిక మందన్న వరుస క్రేజీ ఆఫర్లతో స్టార్ హీరోయిన్ జాబితాలో చేరిపోయింది. తెలుగులో స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న రష్మిక నేషనల్ క్రష్ అనిపించుకుంది. స్వతహాగా కన్నడ అయినా తెలుగు సినిమాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో కన్నడ ప్రేక్షకులు రష్మికపై ఫైర్ అయ్యారు.మాతృ భాషకు సంబంధించిన ఇండస్ట్రీని మరిచిందని కామెంట్‌లు చేశారు. ఆ విమర్శల్ని ఎదుర్కొని ఇప్పుడు వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌ల జాబితాలో చేరింది. ఇండియా వైడ్‌గా స్టార్ హీరోయిన్‌గా క్రేజ్‌ని సొంతం చేసుకోవడమే కాకుండా అదే స్థాయిలో పాన్ ఇండియా సినిమాలని దక్కించుకుంటూ యమ బిజీగా గడిపేస్తోంది. 2024లో పుష్ప 2తో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌ని సొంతం చేసుకున్న రష్మిక అదే హవాని కొనసాగిస్తూ గత ఏడాది -చావా-,-కుబేర- వంటి హిట్‌లని తన ఖాతాలో వేసుకుంది.ప్రస్తుతం కాక్‌టైల్ 2, లేడీ ఓరియెంటెడ్ మూవీ -మైసా-ల్లో నటిస్తున్న రష్మిక తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ వరల్డ్ మూవీలో నటించే ఛాన్స్‌ని దక్కించుకుంది. ఇప్పుడు రష్మిక తరహాలో మరో కన్నడ సోయగం రుక్మిణీ వసంత్ నడుస్తున్నట్టుగా తెలుస్తోంది. తెలుగు సినిమాల్లో రష్మిక పాపులర్ అయినట్టుగానే రుక్మిణి కూడా ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. రుక్మిణీ వసంత్..కన్నడ నాట మారుమ్రోగుతున్న పేరిది. ప్రస్తుతం టాలీవుడ్‌లోనూ ఈ పేరు ప్రధానంగా వినిపిస్తోంది.కాంతార ప్రీక్వెల్ -కాంతార: చాప్టర్ 1తో భారీ క్రేజ్‌ని సొంతం చేసుకున్న రుక్మిణి ఈ సినిమాతో తెలుగు మేకర్స్ దృష్టిని ఆకర్షించింది. రెండేళ్ల క్రితమే నిఖిల్ తో -అప్పుడో ఇప్పుడో ఎప్పుడో- మూవీ చేసింది. సుధీర్ వర్మ డైరెక్ట్ చేసిన ఈ సినిమా టైటిల్‌కు తగ్గట్టే ఎప్పుడొచ్చిందో ఎప్పుడు వెళ్లిందో తెలియకుండానే వెళ్లిపోయింది. దీంతో రుక్మిణి టాలీవుడ్ ఎంట్రీ గురించి పెద్దగా ఎవరికీ తెలియలేదు. కాంతార:చాప్టర్ 1 తరువాతే టాలీవుడ్ మేకర్ల దృష్టి తనపై పడింది. ప్రస్తుతం రుక్మిణి మాస్ ఆఫ్ యాక్షన్ ఎన్టీఆర్ నటిస్తున్న భారీ యాక్షన్ మూవీ -డ్రాగన్-లో నటిస్తోంది.దీన్ని భారీ స్కేల్ లో రిలీజ్ చేయాలని దర్శకుడు ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నాడు. తెలుగు సినిమాలకు పాన్ ఇండియా రేంజ్‌లో మంచి మార్కెట్ ఉన్న నేపథ్యంలో రష్మిక మందన్న తరహాలోనే రుక్మిణి కూడా టాలీవుడ్‌కే ప్రాధాన్యతనిస్తుందా? ..లేక కన్నడలోనూ నటిస్తూ రెండు భాషల్లోనూ పాపులారిటీని దక్కించుకోవాలని భావిస్తుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM